ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

నిదయం 122296

Telephone: 4343

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కొల్లేటికోట గ్రామములో జరుగుచున్న
శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర (తీర్థం) ఉత్సవములు
తే. 12-3-1967 మొదలు 20-3-1967 వ తేదీ వరకు జరుగును
గానున్న భక్తులెల్లరు ఈ ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరింప ప్రార్థన.
హరికథా కాలక్షేపములు జరుపబడును.
N. B :- గుడివాడ-టు భీమవరం రూటు మధ్యలో గల "ఆకివీడు" గ్రామములో కొల్లేటికోట చేరుటకు వసతులు. లాంచీ సర్వీసులు గలవు.
కొల్లేటికోట. కృష్ణాజిల్లా.
ఇట్లు నైదు గంగరాజు మేనేజింగ్ ట్రస్టీ

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

శ్రీ స్వదేశి ఆభరణములు. అందమైనవి. గ్యారంటీగలవి.
శ్రీస్వదేశి గోల్డు కవరింగ్ వర్క్సు
చిలకలపూడి P.O. మచిలీపట్నం-2. (A.P.)

సంపుటి 7 :: సంచిక 247 | విజయవాడ, మార్చి 11, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పై

పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి మురార్జీ పోటీ

"క్లిష్టపరిస్థితిదృష్ట్యా తన విధిని" నెరవేరుస్తున్నట్టు శ్రీ దేశాయ్ ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుడు ఏర్పాటుచేసిన సంయుక్త సమావేశ వైఫల్యం

న్యూఢిల్లీ మార్చి 10—

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి తాను పోటీ చేయగలనని శ్రీ మురారీ దేశాయ్ నేడు ప్రకటించారు "చివరకు పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చాను" అని ఆయన అన్నారు.

ఇంతకు పూర్వం కామరాజ్ ఇందిర, మురారీ దేశాయి సంయుక్త సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక సాధనకు జరిగిన కృషి విఫలమైనది.

తన నిర్ణయాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌కు తెలియజేసినట్టు శ్రీ మురార్జీ విలేకరులకు చెప్పారు.

అన్ని పరిస్థితులకు చెందిన పెక్కుమంది తనను పోటీచేయవలసినదిగా కోరిన దృష్ట్యా గట్టిలో శ్రీ మురార్జీ ప్రకటించారు.

ఎవరు ఉత్తమ నాయకులు అనే విషయం పార్లమెంటు సభ్యులు తుదకు నిర్ణయించవలసివున్నది అని ఆయన అన్నారు.

"అయిష్టంగా నేను ఎన్నికకు ఏదీ చేయను" అని శ్రీ మురార్జీ ఒక ప్రశ్నకు జవాబుగా అన్నారు.

ఈ నిర్ణయం గైర్హాజరానికి ఎట్టి వత్తిడి తీసుకురావడం జరగలేదని ఆయన అన్నారు ఎవరు తనపై ఈ నిర్ణయం రుద్దలేదని ఆయన స్పష్టపరచారు.

కడచిన కొద్ది రోజులుగా వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకొన్నారా అని ప్రశ్నించగా వాటిని తాను పరిశీలించడం జరిగినదని లేకపోతే తన నిర్ణయాన్ని వాయిదా వేసుకొనడం జరిగేది కాదని ఆయన అన్నారు.

ఎట్టి సూచనలు చేసినది వెల్లడించడానికి ఆయన విరాకరించారు.

కాంగ్రెసు అధ్యక్షులు మీకు ఎట్టి సలహా లను ఇచ్చారు అని ప్రశ్నించగా "ఆ ప్రశ్న కిటు అడగవలసినదికాదు" అని శ్రీ మురార్జీ అన్నారు.

"జయాపజయాలపట్ల విశ్వాసంతోవున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా "విజయం ఎప్పుడూ భగవదధీనమని చేతులలో వుంటుంది" అని. పిల చేతులలో లేదా అని ఒక విలేకరు ప్రశ్నించారు.

శ్రీ దేశాయ్: పార్లమెంటు సభ్యుల చేతులలో తప్పక వుంది. అయితే తుదినిర్ణయం జరగవలసిన చేతులలోనే వున్నది.

తాను పోటీ చేయ నిర్ణయించుకొన్నట్లు శ్రీ దేశాయ్ శ్రీమతి ఇందిరా గాంధీకి శ్రీ కామరాజ్‌కు తెలియజేశారు.

గెలిచినట్లయితే తాను అనుసరించే విధానాలను వివరించ గలరా అని ప్రశ్నించగా, "తప్పకుండా వివరిస్తాను. అందుకు తగిన సమయంలో" అని ఆయనన్నారు

ప్రస్తుత నాయకత్వంపై మీకున్న అభిప్రాయాలు ఏమిటి అని ఒకరు ప్రశ్నించారు "ఆ విషయం నిర్ణయించి వలసినది ప్రజలు నేను కాదు. ఎవరు ఉత్తమ నాయకులు ఆనేది ప్రజలు నిర్ణయించవలసి వుంటుంది" అని మురార్జీ అన్నారు.

నిర్ణయం తీసుకోవలసినప్పుడు శ్రీ కామరాజ్ ఏమి వ్యాఖ్యానించారు అని ప్రశ్నించగా ఆ ప్రశ్నకు శ్రీ కామరాజ్‌ని అడగండి అని అన్నారు.

తాను ఎన్నికయిన పక్షంలో వ్యక్తిగత మధ్య విరోధం సమసిపోయి పనిచేసే వాతావరణంతో వున్నానని ఆయన అన్నారు.

మీరు పోటీనుంచి ఉపసంహరించుకొనే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా "అన్నిటికి అవకాశాలున్నాయి. నేను మరి నిర్ణయం సంతరించవచ్చు. ప్రత్యర్థి ఉపసంహరించుకొనే అవకాశాలు కూడా వుండవచ్చు" అని శ్రీ మురార్జీ అన్నారు.

మీరు ఎందుకు పోటీ చేస్తున్నారు? అని దేశాయ్ జవాబు: నేను ఉత్తమ నాయకుడనని నిరూపించుకొనగలననే విశ్వాసం వున్నందున

పార్టీ నాయకత్వం విషయంలో శ్రీ కామరాజ్ వైఖరి మీకు సంతృప్తిని కలిగించిందా?

(మిగతా 4 వ పేజీలో)

ఎల్లాపురంలో పోలీసులపై 70 మంది గ్రామస్తుల దాడి

ఇద్దరి అరెస్టు; ముగ్గురు కానిస్టేబుల్స్‌కు గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10— నెదర్లలో ఈ నెల ఆరవ తేదీన ఇరువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో ఒకరి మృతికి కారణమైన కొండపు దుంతగుడు ఎల్లాపురం గ్రామంలో పున్నారని తెలిసి. ఆ ప్రాంతం సబ్ ఇన్‌స్పెక్టర్ సాయుధులైన పోలీసులతో వెళ్ళి ఒకరిని అరెస్టు చేశారని నేటికాలపటకు అందిన అధికార వార్త ద్వారా తెలుస్తున్నది.

"గత ఆదివారం తేదీన ముదిరాజులకు, హరిజనులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఒకడు మరణించినట్ "అంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే"

కాని ఆ గ్రామంలోని 70 60 మంది పోలీసులను చుట్టు ముట్టి ఒక పోలీసు చేతిలో వున్న తుపాకిని ఎత్తుకొని పారిపోతుండగా. మరికి భయపెట్టడానికి ఇంకొక పోలీసు గాలిలో రెండు రౌండ్లు పేల్చాడు. దానితో ఆగుంపు చెల్లాచెదురయింది. ఆ గుంపుకు చెందిన ఇద్దరు నాయకులను పోలీసులు అరెస్టుచేశారు.

ఈ సంఘర్షణలో ముగ్గురు పోలీసు కానిస్టేబుల్స్ గాయపడారు.

ఫ్రాంక్ ఆంథోనీ,

న్యూఢిల్లీ, మార్చి 10— లోకసభకు ఫ్రాంక్ ఆంథోనీ, ఎ. ఎం. టి. జాకోబ్ తిరిగి నామినేట్ చేయబడినారు.

రాజ్యాంగం 331వ ప్రకరణను అనుసరించి ఆంగ్లో ఇండియన్లకు లోకసభలో ప్రాతినిధ్యం ఇచ్చే నిమిత్తం వీరు నామినేట్ చేయబడినారు.

జైలునుంచి 20 మంది మిజో దుండగుల పరారీ

ఇంఫాల్, మార్చి 10 — అస్సాం రాష్ట్రంలోని మిజో కొండల జిల్లా ప్రధాన కేంద్ర మగ్గు ఐజాల్ పట్టణంలోని జైలు నుంచి దాదాపు 20 మంది మిజో దుండగులు తప్పించుకొని పారిపోయారని తెలుస్తున్నది మార్చి 7 వ తేదీన ఈ సంఘటన జరిగింది.

జైలు నుంచి తప్పించుకొనిపోయిన వారంతా ప్రభుత్వంచే నిషేధింపబడిన మిజో జాతీయదళపు ముఖ్యనాయకులు. వారి అనుచరులు.

జైలు కస్టడీలో ఉంచబడిన మిజో దుండగులు తమను ఉంచిన గదుల కిటికీలు బద్దలుకొట్టి దూకి పరారయ్యారు. ఒకరు మరణించినట్టు వారి జాడలు అడవులలోకి పారిపోయారని తెలుస్తున్నది.

భద్రతాదళాలు తప్పించుకొని పోయిన వారికై వెదకుతున్నాయి.

"నేను పార్టీ నాయకురాలుగానే వున్నాను" - ప్రధాని ఇందిర వ్యాఖ్య

శ్రీ మురార్జీకి తన కొత్త మంత్రివర్గంలో ద్వితీయస్థానం కల్పించడానికి తాను సమ్మతించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 10—

తాను కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలుగా ప్రస్తుతం వున్నానని, పార్టీ అవిశ్వాసతీర్మానం ఆమోదించేంతవరకు తాను ఆ పదవిలో వుండగలనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు

తన అభ్యర్థిత్వాన్ని లాంఛనంగా ప్రకటిస్తున్నారా అని విలేకరులు ప్రశ్నించగా ప్రధాని నైతికంగా జవాబు ఇచ్చారు.

శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటన అనంతరం పత్రికా విలేకరులు అడిగిన కలు సు కున్నారు.

తనను పెద్ద వాణిజ్య సంస్థ లేవైనా సమర్థిస్తున్న విషయం తెలియదని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు. "నాకు ఆ విషయంపీడీ తెలియదు. వారు ఏ రూపంలో నైనా తోడ్పాటు కలుగజేసుకొనడం పార్టీ నాలు అనే విషయం లోపలి శ్రీ మురార్జీతో పరిభవిస్తున్నాను" అని ఆమె అన్నారు.

పెద్ద వాణిజ్య సంస్థలు తోడ్పాటునిస్తారా అని ప్రశ్నించగా. "నేను ఎవరిని కోరలేదు. నా తరఫున ఏ వాణిజ్య సంస్థ అయినా పనిచేస్తున్న విషయం నాకు తెలియదు" అని ఆమె అన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్‌కి సూచించిన ప్రణాళికలను గురించి వెల్లడించవలసినదిగా కోరగా. కేంద్ర మంత్రివర్గంలో శ్రీ దేశాయ్‌కి ద్వితీయ స్థానం యివ్వాలని కొందరు సూచించారని. అయినను ముఖ్యమైన మంత్రిత్వశాఖ యివ్వాలని కోరారని ఆమె అన్నారు.

మంత్రివర్గంలో ద్వితీయస్థానం యివ్వడానికి తనకు సమ్మతమైనదని, అదే విధంగా ముఖ్యమైన శాఖకూడా యివ్వడానికి అంగీకరించానని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఈ ప్రతిపాదన అనంతరం శ్రీ మురార్జీకి తన ప్రధాని పదవి, హోమ్‌శాఖ కావాలని కొందరు సూచించారని ఆమె అన్నారు అప్పుడు ఆయన కేంద్రంలోను, రాష్ట్రాలలోను విభిన్న మంత్రిత్వ శాఖలపై ఆధిపత్యం వహించగలరని వారు అన్నారు.

అయితే ఈ ప్రతిపాదనలో తనకు ఎట్టి సంబంధం లేదని శ్రీ మురార్జీ తెలిపారు.

నేటి ఉదయం శ్రీ మురార్జీ దేశాయ్‌తో జరిగిన సంప్రతింపులను గురించి అడిగిన ప్రశ్నకు ఆమె జవాబు యిస్తూ, ఒప్పందం సుదీర్ఘం మంచిదని తాను భావించానని, తాము విడిగా చర్చలు జరిపివున్న పక్షంలో సవరణగాహన లోపించడం సంభవించేదని భావిస్తున్నానని అన్నారు.

ఉభయుల మధ్య ఏదైన రాజీ ప్రతిపాదన వున్నదా అని ప్రశ్నించగా, శ్రీ దేశాయ్‌కి కేంద్ర మంత్రివర్గంలో ద్వితీయ స్థానం

(మిగతా 4 వ పేజీలో)

తప్పక చూడండి!

స్త్రీ లు తుకు ఆలయము లోని విగ్రహము లాంటిది. ఆస్థానములో యున్నంతవరకు అందరు ఆరాధించుతారు. బయట పడితే మామూలు రాయిగా చూస్తారు. కాబట్టి స్త్రీ అసహాయముతో భర్త సాన్నిధ్యమును ఒదులుకోరాదు లక్ష్మి తానట్లు సుఖవించిన అనుచాట్లను సోదిహరణములుగా నిరూపించిన గొప్పనిక్రిమ

నిర్దోషి

చిత్రము ప్రారంభమునుండి తప్పక చూడండి.

నిర్మాతలు: వి. బాబాబురావు యన్. రామకృష్ణా

నువ్వు!

మనవారినీ, కాదనలేని శక్తిగా కాని వస్తువును. మీ సంతృప్తి కొరకు మేరైక వర్జీనియా పొగాకు నిపుణతతో దీర్ఘమించబడినది.

చిట్టచివరి వరకూ మంచిది!

13 తేదీన మైసూరు కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

దాదాపు 13 మంది క్యాబినెట్ మంత్రులు, తొమ్మిదిమంది ఉప మంత్రులు ఉండవచ్చు

బెంగుళూరు, మార్చి 10—

శ్రీ ఎస్ నిజలింగప్ప నాయకత్వంలో మైసూరు కొత్త మంత్రివర్గం మార్చి 13న ప్రమాణ స్వీకారం చేస్తుంది మార్చి 15న మైసూర్ రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభమవుతుంది

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్ళిన శ్రీ ఎస్ నిజలింగప్ప మార్చి 13 న మధ్యాహ్నం బెంగుళూరు వస్తారు. రాగానే, రాజ్‌భవన్‌కు వెళ్ళి తమ మూడవ మంత్రివర్గం సభ్యుల గురించి గవర్నరు శ్రీ వి. వి. గిరికి వివరిస్తారు అదేరోజు కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తుంది. 15 వ ప్రారంభమయ్యే మైసూరు శాసనసభ. శాసనమండలి సమావేశానికి గవర్నరు ప్రారంభోపన్యాసానికి నూతన మంత్రి మండలి తుది రూపు ఇవ్వాల్సివున్నది.

ఇంకా మైసూర్ నూతన మంత్రిమండలి సభ్యుల సంఖ్య నిర్ణయింపబడలేదు. 12 లేక 13 మంది క్యాబినెట్ మంత్రులు, ఎనిమిది లేక తొమ్మిదిమంది ఉపమంత్రులు ఉంటారని తెలుస్తున్నది

మైసూర్ రాష్ట్ర బడ్జెట్

మార్చి 23న మైసూరు రాష్ట్ర 1967-68 సంవత్సర బడ్జెట్ ఉభయ శాసనసభలలో ప్రవేశపెడుతుంది బడ్జెట్‌పై శాసన సభలో మూడు రోజుల సాధారణ చర్చ శాసన మండలిలో రెండు రోజుల సాధారణ చర్చ జరుగుతుంది.

అస్సాం కొత్త మంత్రి మండల్

16వ తేదీన ప్రమాణ స్వీకారం

గౌహాతి, మార్చి 10 — శ్రీ బిమల ప్రసాద్ చాలిహా అధ్యక్షతలో అస్సాంలో కాంగ్రెసు మంత్రివర్గం ఈ నెల 16 న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తుంది.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చాలిహాను శాసనసభ్యులు ఎన్నుకొన్నారు. 19వ తేదీన శీతాకాల సమావేశాలు జరిగి వస్తాయి. ఢిల్లీ నుంచి రాగానే గవర్నర్ శ్రీ విష్ణు రాజోకు తమ మంత్రి మండలి సభ్యుల జాబితాను అందచేస్తారు.

శ్రీ పి సిహెచ్ ఎన్ రాజు

హైదరాబాద్, మార్చి 10— సెంట్రల్ రిజర్వ్ డిపోజిటరీ ఫైర్ లిక్విడేటర్‌గా శ్రీ పి. సిహెచ్ ఎన్ రాజు ఎమ్ఎస్సీ రాజీనామా చేశారు. శ్రీ కె భుజంగరావును నియమించారు.

1967 మార్చి 11 శనివారం
శ్రీ ప భవనామ సంవత్సర
మాఘ అ వాస్య
అమావాస్య : ఉ॥ 9-10 పూర్వాభాద్ర రా॥ 10-42
వర్జ్యం : లేదు

* * *

1967 మార్చి 12 ఆ వారం
శ్రీ ప భవనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ పాడ్యమి
పాడ్యమి ఉ॥ 11-06 ఉత్తరభాద్ర రా॥ 1-03
వర్జ్యం : ఉ॥ 9-14 నుంచి 11-00 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ కబీర్ కబుర్లు

ప్రభుత్వ, ప్రతిపక్షాల సయోధ్య ఎలా సాధ్యం?

చైనాతో మన సరిహద్దు వివాదం అయిదేళ్లుగా ప్రతిష్టంభనలో పడిపోయినమాట నిజమే. అయితే, దీనికి బాధ్యత ఇండియాదేనని భావి చేవారు దేశంలో కొందరు లేకపోలేదు.

ముఖ్యంగా లెఫ్టు కమ్యూనిస్టుల దృష్టిలో 1962 నాటి సంఘటనలకు ఇండియాదే బాధ్యత. ఆ సంవత్సరంలో చైనా మన సరిహద్దులపై చేసిన దండయాత్ర వారి దృష్టిలో దండయాత్ర కాదు; అది చేసిన దురాక్రమణ దురాక్రమణ కాదు; తప్పంతా ఇండియాదే చైనాతో మనం బేషరతుగా సంభాషణలు ప్రారంభించాలి ఏదో విధంగా రాజీపడి సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలి ఇదీ వారి వాదం.

చిత్రం ఏమిటంటే, నిన్న మొన టివరకు ఇండియా ప్రభుత్వంలో సభ్యుడైన శ్రీ హుమయూన్ కబీర్ లెఫ్టుకమ్యూనిస్టుల వాదాన్ని ఇప్పుడు సమర్థించడం మంత్రిపదవి పోగానే ఆయనకు ఇండియా ప్రభుత్వపు ఇతర విధానాలతో పాటు చైనాపట్ల అనుసరిస్తున్న వైఖరిలో కూడా లోపాలు కనబడ్డాయి లండన్‌లో ఆయన పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ లెఫ్టుకమ్యూనిస్టుల చైనీస్ అనుకూల విధానాన్ని సమర్థించడమే కాదు; ఆ విధానాన్ని భారత ప్రజలలో అధిక సంఖ్యాకులు బలపరుస్తున్నట్టు మొన్నటి జనరల్ ఎన్నికలు నిరూపించాయని ప్రకటించారు ఇది మరీ విడ్డూరం

మొన్నటి ఎన్నికలలో భారత ప్రభుత్వపు విదేశాంగ విధానం, ముఖ్యంగా చైనాపట్ల అది అనుసరిస్తున్న విధానం ప్రజల పరీక్షకు నిలబడిన పెద్ద సమస్య కానేకాదు లెఫ్టు మ్యూనిస్టుల ఎన్నికల ప్రణాళికలో మన చైనీస్ విధానం ప్రస్తక్తి వుండవచ్చుకాని, అది ఎన్నికల సమస్యగా రూపొందలేదు ప్రజలకు ముఖ్యంగా తోచినవి దేశంలోని ఆందోళనకరమైన పరిస్థితులు—ఆహారం కొరత, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, అవినీతి, మాటలకు చేతలకు మధ్యగల వ్యత్యాసం మొ లైనవి ఈ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెసు వైఫల్యంపట్ల మ అసంతృప్తినే ప్రజలు ఎన్నికలలో వ్యక్తంచేశారు పెక్కుచోట్ల కాంగ్రెసేతర పక్షాలను అభిమానించారు అంతేతప్ప, లెఫ్టుకమ్యూనిస్టులు, వారితో బంగ్లా కాంగ్రెసు ద్వారా కొత్తగా కలసిన శ్రీ హుమయూన్ కబీర్ చెబుతున్నట్టు చైనా పరతులకు లోబడి గజీ పడాలన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేశారనడానికి ఎక్కడా ఆస్కారమే లేదు

చైనాతో మనకు మరి చాల సంవత్సరాల వరకు విరోధం తప్పదని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ఒకసారి అన్నారు ఇది చైనాపట్ల విదేషతోనో దానితో మైత్రి మనకు గిట్టకనో చెప్పినమాట కాదు చైనాతో మైత్రి తిరిగి నెలకొనాలని మనం అప్పటికీ, ఇప్పటికీ గాఢంగా వాంఛిస్తూనే వున్నాము అయితే, తిరిగి నేహ సంబంధాలకు, కనీసం వివాదంపై చర్చలకు గల అన్ని ద్వారాలను చైనా బుద్ధిపూర్వకంగా మూసివేసింది ఇరుగు పొరుగు రాజ్యాలతో మైత్రినిగాని, ప్రపంచ శాంతి సుస్థిరతను గాని అది కోరదలంలేదన్న విషయం ఇటీవలి దాని చర్యలన్నీ విరూపిస్తున్నాయి కాగా, దాని వైఖరిలో మార్పురానంతకాలం మనం సంధి సంభాషణలు ప్రారంభించాలనడం వివేకం కాబోదని శ్రీ హుమయూన్ కబీర్ వంటివారు గహించడం మంచిది

కేంద్రం, రాష్ట్రాలు

నాల్గవ జనరల్ ఎన్నికల ఫలితంగా ఇండియాలో నిజంగానే నూతనశకం పారంభమైంది ఇదివరలో కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలే అధికారంలో వుండగా, ఇప్పుడు కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర పక్షాలు అధికారానికి వచ్చాయి ఫెడరల్ రాజ్యాంగం కలిగిన ప్రజాస్వామిక దేశాల కిది కొత్త కాకపోవచ్చు గాని, మన దేశానికి మాత్రం ఇది నిస్సందేహంగా కొత్త పరిస్థితే ఈ కారణం చేతనే ఈ నూతన పరిస్థితి పెక్కు వర్గాలలో చర్చనీయాంశం అవుతున్నది

అయితే రాష్ట్రాలలో మంత్రివర్గాలు ఇప్పుడే ఏర్పడుతూ, పని ప్రారంభిస్తున్నాయి కేంద్రంలో కూడా కొత్త మంత్రివర్గం ఏర్పడిన తర్వాత, మరికొంతకాలం పోతేగాని, కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలు ఏవిధంగా పరిణమించనున్నవో చెప లేము

ఇప్పటివరకు కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో ఒకే పార్టీ వున్నందున, అగ్ర నాయకత్వం కేంద్రంలో కేంద్రీకృతమై వున్నందున, కేంద్రం చెప్పడం, రాష్ట్రాలు వినడంగా పరిస్థితి వుండేది మొన్న కాంగ్రెసు కార వర్గ సమావేశంలో శ్రీ సంజీవరెడ్డిగారు దీన్ని దృష్టిలో పెట్టుకునే రావచ్చు రాష్ట్రాలు మునిసిపాలిటీల సాయికి దిగజారిపోయిన వన్నారు దీనిలో కొంత అతిశయోక్తి వున్నా, కొంత నిజంకూడా లేక పోలేదు

అయితే, ఇరుపై ఆ విధంగా జరిగకపోవడానికే అవకాశాలెక్కువగా వున్నాయి కాంగ్రెసేతర ప్రభుత్వాల నాయకులు తమకు, కేంద్రానికి కలతలు రాగల పనుకోవడం లేదని చెబుతున్నారనుకోండి ప్రధాని ఇందిరాగాంధి కూడా అదేమాట అన్నమాట నిజమే కాని ఆవిధంగా కలతలు రాకుండా చేయడానికి అటు కేంద్ర నాయకత్వంలోను, ఇటు రాష్ట్రాల నాయకత్వంలోను ఎంతో సంయమనం, పరస్పరావగాహన, సర్దుకుపోగల ధోరణి అవసరమవుతాయి లేకపోతే, ఆహార రంగంలోనేకాదు, ప్లానింగ్ రంగంలోనేకాదు. ప్రాజెక్టులు, పరిశ్రమలు, అంతరంగికమైన పనరుల పంపిణీ, విదేశీ మారకపు దవ్యం పంపిణీ మొదలైన అన్ని విషయాలలోను కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య, రాష్ట్రాలలో రాష్ట్రాలమధ్య విభేదాలు, విచ్ఛిన్నకర ధోరణులు ప్రబలే ప్రమాదం తప్పదు

ఇ తేకాదు; కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన రాష్ట్రాలలో తమకు ఇతోధికమైన అధికారాలివ్వాలని నాయకులు కోరడం ప్రారంభించారు వీరినిచూసి కాంగ్రెసు ప్రభుత్వాలేర్పడిన రాష్ట్రాలలో కూడా ఇదేకోర్కె ప్రారంభ కావచ్చు అన్నిటా కాంగ్రెసు ప్రభుత్వాలేవున్న రోజులలో సయితం ఈ కోర్కె ఏ స్వల్పంగానైనా వినబడుతూరాగా, ఇప్పటి మారిన పరిస్థితి రాష్ట్రాలకు ఇతోధికాధికారాలివ్వాలనే నినాదం మరింత బలపడడంలో ఆశ్చర్యంలేదు దీన్ని పూర్తిగా త్రోసిరాజనడం కూడా కేంద్రానికి పోనుపోను అసాధ్యం కాక తప్పదు. రాజ్యాంగానికి సమ్మతమైన మేరకు, ప్రజల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి, జాతీయశ్రేయస్సుకు దోహదమైన మేరకు రాష్ట్రాలకు ఇతోధిక స్వేచ్ఛను అనుమతించడమే సముచితం కావచ్చు.

మధ్యప్రదేశ్ మాజీ మంత్రి

పదవి పోగానే మంత్రి మనస్తత్వం ఏ విధంగా వుంటుంది దీనికి సమాధానం చెప్పడానికి పెద్దగా పరిశోధనలు చేయనక్కరలేదు మంత్రుల ప్రవర్తననుబట్టి, మాజీ మంత్రుల మనస్తత్వాన్ని సులభంగానే ఊహించవచ్చు

మంత్రిపదవిని విడిచిపెట్టగానే, నిద్రనుంచి మేల్కొన్నట్టు ఏదో మత్తు దిగిపోయినట్టు, తనలో ఎక్కడో జ్ఞాని ఏర్పడినట్టు, కుడిచెయ్యి చచ్చుపడినట్టు, ఏ జూదంలోనో సర్వం కోల్పోయినట్టు వుండవచ్చు

"ఐవరీ టవర్"వంటి ఆ పదవి నుంచి దిగి వీధిలో అడుగుపెటగానే రిప్ వాన్ వింకిల్‌కు వలె ప్రపంచమే కొత్తగా కనిపించవచ్చు. రోడ్లమీద గతుకులేకాదు పేదల బతుకులలో గతుకులు, రేషన్ దుకాణాల ముందు క్యూలు, పెరిగిపోయిన ధరలు. ప్రభుత్వ శాఖలలో అవినీతి, కొత్తమంత్రుల అసమర్థత పరిపాలనా విధానాలను సంస్కరించవలసిన ఆవశ్యకత—ఇటువంటి వెన్నో మాజీమంత్రికి మొదటిసారిగా కనిపించవచు

అయిప్పుడు పదేళ్ళ తర్వాత పదవినుంచి దిగిన మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ ఎన్ భక్లాకు చిల్లర డబ్బులు కొత్తగా, వింతగా కనబడడంలో ఆశ్చర్యం ఏముంది? ఏ నాణెం విలువ ఎంతో, వేర్వేరు నాణాలను లెక్కపెట్టడం ఎలాగో తెలియక ఆయన తికమక పడ్డారట. అవును మరి ఆయన ఆర్థికమంత్రే కావచు గాని, ఆయన పని ఎంతసేపు కాగితాలపై కోట్లు, లక్షల మొత్తాలతోనే గాని వాస్తవ జీవితాన్ని పోలిన చిల్లర డబ్బులతో కాదుగదా!

మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రేళ్ళూనాలంటే, జనరల్ ఎన్నికలను కేవలం జయప్రదంగా జరిపితే సరిపోదని ఢిల్లీలోని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దేశాన్ని ప్రజాస్వామ్య పథం వైపుగా పురోగమింపజేయడంలో తమ పాత్ర కూడా కలదని ప్రతిపక్షాలు గుర్తించేట్టు చేయాలని. ఇందుకు కొన్ని సంప్రదాయాలను ప్రవేశపెట్టాలని చిరు అంటున్నారు.

ప్రభుత్వ, ప్రతిపక్షాలమధ్య అలాంటి అవగాహన లేకపోయినప్పుడు, ప్రతిపక్షాలవారు అవాంఛనీయమైన ఎత్తుడలకు దిగారు. అంటే దీని అర్థం కాంగ్రెసు ప్రతిపక్షాలందరు బాధ్యతా రహితులని కాదు. కాని, బాధ్యతాయుతులు మైనారిటీలనే పున్నారని చెప్పక తప్పదు.

ఒక ప్రత్యేక రాజకీయ విలేకరి

కొత్త ప్రభుత్వం బాధ్యతలు

ఈ నెలాఖరులో కొత్తప్రభుత్వం అధికారంలోకి రాగానే అది ముందుగా పరిశీలించవలసిన సమస్య అసియాలోని ఏయే దేశాలతో సదవగాహన సాధ్యమౌతున్న విషయం. గతంలో ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం, థాయిలాండ్ జపాన్‌లతో సత్సంబంధాలకు తగిన పునాదులు పడలేదు. ఈ రాజ్యాలలో కొన్ని అమెరికా బంట్లు అనిగాని, పాశ్చాత్య రాజ్యాల ఏజెంటు అనిగాని కొట్టిపారవేయడం సులభమే. అయినప్పటికీ, ఈ దేశాలలో కొన్ని—ముఖ్యంగా జపాన్—నుంచి అభివృద్ధిని పొందించింది.

ప్రజల మధ్య సంబంధాలు

జపాన్ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకొనడానికి కిందటి సంవత్సరం కొన్ని ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు టోక్యో, ఢిల్లీలమధ్య అధికార స్థాయిలో తరచుగా సంప్రతింపులు జరుగుతున్నాయి. అయితే, ఉభయ దేశాల ప్రజల మధ్య సరైన సంబంధాలు ఏర్పడలేదు ఉదాహరణకు, ఇరుయాలో పెక్కుమంది జాపనీస్ విలేకరులుండగా, ఆ దేశంలో మన విలేకరులు చాల తక్కువ మంది వున్నారు. ఈ రెండు దేశాలమధ్య యాత్రికులసంఖ్య పెరగడానికి కూడా ప్రయత్నాలు జరగలేదు జపాన్‌నుంచి ఇండియాకు వచే యాత్రికులు సౌకర్యార్థం ప్రత్యేక మానాలను ఏర్పాటు చేయవచ్చు అందువల్ల ఈ రెండు దేశాలమధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు జరగడం లేదు. జపాన్ యూనివర్శిటీలలో భారతీయ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా వుంది.

రాజకీయవిభేదాలు: సాంస్కృతిక సంబంధాలు

రాజకీయ విభేదాలున్నప్పటికి ఈ దేశాలతో ఇండియా తన సంబంధాలను విస్తృతం చేసుకోవాలి. ఎందువల్లనంటే. ఆసియాలో మనం రాజకీయ ఏకాకులుగా వుండలేము. చైనా దురాక్రమణ జరిగినప్పుడు శ్రీ నెహ్రూ సయితం ఈ విషయాన్ని గుర్తించారు. చైనా ఎలుకుబడిని నిరోధించకుండా ఆలీన విధానాన్ని గురించి మాట్లాడి ప్రయోజనం లేదని మన రాజకీయ విధాన నిర్మాతలు గ్రహించారు.

ఈ భావంవిదేశాంగశాఖ అధికారులలోకూడా ప్రబలుతున్నది. ఒకదేశం రాజకీయ విధానాలతో నిమిత్తం లేకుండానే ఇండియా దానితో సంబంధాలను నెలకొల్పుకోవాలని నిపుణులు భావిస్తున్నారు

ఈ దేశాలలో కొన్నింటి రాజకీయ విధానాలు ఏవైనప్పటికీ అవి ఇతర రంగాలలో చాలా అభివృద్ధిని సాధించాయి. జపాన్ నేడు ప్రపంచంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక దేశాలలో ఒకటి. అలాగే పార్మోజా కూడా వ్యవసాయరంగంలో చాలా ముందంజ వేసింది. రాజకీయంగా మనం జాతీయ చైనాను గుర్తించకపోవచ్చు. కాని. దాని ఆర్థికాభివృద్ధిని మనం నిరాక్షేపం చేయలేము. దాని నుంచి కోసం కొంత ప్రయోజనాన్ని పొందవచ్చు.

"ఎవరో మంత్రిగారు ప్రారంభోత్సవం చేస్తారట!"
"అంటే ఎవరికైనా తుర కర్మ చేయడంతోనే ప్రారంభోత్సవం జరుపుతారా ఏమిటి?"

జనవాక్యం

ఓట్లలెక్కింపులో మార్పు

1967 సార్వత్రికపు ఎన్నికలు బాగా జరిగాయనే అనుకోవచ్చును. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలబట్టి ఓట్లులెక్కింపు విధానం మారవలసి వున్నది ప్రస్తుత విధానం ప్రకారం ఏ బూత్‌కు ఆ బూత్ ఓట్లు లెక్కిస్తున్నారు. ఏ గ్రామంలో ఏ అభ్యర్థికి మెజారిటీ వచ్చిందో తెలుస్తున్నది. దీనినిబట్టి నెగ్గిన అభ్యర్థి చాలా దృక్పథంలేక తనకు మెజారిటీ ఇచ్చిన గ్రామాలకు ప్రభుత్వ విధానములకు, నిబంధనలకు వ్యతిరేకంగా కూడా అనేక సౌకర్యాలు తన రాజకీయ అధికార ఒత్తిడినిచ్చి చేయిస్తూ, మెజారిటీరాని గ్రామాలకు రావలసిన ముఖ్యావసరాలు జరిపించకుండా ఒక్కొక్కసారి అడ్డు తగులుతున్నాడు.

ఓట్ల లెక్కింపు విధానం గురించి, నియోజకవర్గంలోని బూత్‌లలోని ఓట్లన్నిటి కలిపి ఒకేసారి లెక్కించిన ఏ గ్రామం ఎవరికి మెజారిటీ ఇచ్చినదో తెలియకుండా వుంటుంది. వ్యక్తికి రహస్యపు బాలెట్ వలెనే గ్రామానికికూడా రహస్య బాలెట్ కింద వుంటుంది ఓటర్ల దృష్టిలో ఎన్నికల కమిషనరు ఈ సూచన గమనించి రాబోవు ఎన్నికలలో ఈ పద్ధతి అమలుపరచ కోరుతున్నాను.

నమ దూరి సూర్య వెంకటరితం,
పంచాయితీ సభ్యురాలు, కొత్తచేట.

* *

కృష్ణా వెస్ట్రన్ డివిజనులో దాళవా : సెంట్రల్ సబ్ డివిజనులో నీటి కరువు

నాగార్జునసాగర్‌వద్ద నీరుఆపి కృష్ణాడెల్టాకు అదనంగా నీరు ఇచ్చినా ఈ సంవత్సరం నీటి కరువు ఏర్పడింది.

సరాసరి తుంగభద్రనుంచి రెండవ పంటకు నీరు వచ్చిన సంవత్సరాలలో కూడా నీటి కరువు బాధపడలేదు

కృష్ణానదిలో ప్రవాహం బరాజీ వద్ద పదకొండు అడుగుల నీరు వున్నది పూర్వం ఏడు అడుగులు నీరు వున్నప్పుడు నీటి సరఫరా బాగా వున్నది. కాని, ఈ సంవత్సరం నీటికొరకు మేము పడుతున్న బాధలు గత పది సంవత్సరాలలో ఎన్నడుపడలేదు.

ముఖ్యంగా ఈస్ట్, వెస్టు కాలువలకు దుగ్గిరాలనుంచి, తురుమెళ్ళవరకు తోటకూములు, ప్రత్తికి నీరు ఇవ్వడం ఈబాళవా సమయంలో ఈ కాలువలు పైన చెప్పిన తోటలకు కలుపుకొని, లగిసిం నీరు ఇస్తేనేగాని మాకు లెక్క ప్రకారం నీరు అందదు.

కాలువలలోని నీటి మట్టం కొంతలు దృష్టిలో ఉంచుకొని నీరు వదులుతున్నారు. కాలువలకు మరమ్మతులు జరిపి, సుమారు అయిదు, ఆరు సంవత్సరాలు అయినందున నీటి మట్టాలకు 1½ అడుగు నీరు హెచ్చుఇస్తేనేగాని, లెక్క ప్రకారం వదలినట్టుకాదు.

పై నుంచి నీరు క్రిందకువాని ఇటువంటి తరుణంలో ఇటూ ఐదు పదవల కాలువ నుంచి ఉప్పు కాలువలోనికి నీరు పంపు తూములుగుండా అందించేవారు. అధికారులు వెంటనే ఆ ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతున్నాను పెనుమంచి వచ్చే నీరు వంతుల ప్రకారం ఇస్తే కాలువల నీటి మట్టాలు కొద్దిగా హెచ్చించవచ్చును.

ఎగ్జిక్యూటివ్ అధికారులు వెంటనే శ్రద్ధ వహించి పట్టలవారిపాలెం, దండోలు, ధాళిపాలెం గ్రామాలలో వున్న సుమారు 1,500 ఎకరాల రెండవ పంటను రక్షించగలరని ఆశిస్తున్నాను.

మంతెన వెంకట రాధాకృష్ణంరాజు
బాపట్ల

ఇండియాలో ఎన్నికలు : విజేతలు, పరాజితులు

ఇక్కడ "ఓటమి" అనే మాట భారతీయ ఎన్నికల విషయంలో ఇటీవల తరచుగా వినవస్తున్నది. నా అభిప్రాయం ఈ ఓటమి భారతీయ ప్రజలకు కాదు. ఎందువల్లనంటే, వారు ఎన్నికలలో తమ విముక్తిని ప్రదర్శించారు. కాబట్టి, వారు విజేతలే. ఇక, ఇది కాంగ్రెసుకు కూడా ఓటమి అని నేను అనుకోను. కాకపోతే, కేవలం సీటును లెక్కిస్తే ఇది కాంగ్రెసుకు ఒక "చెనుకంజ," ఒక విధంగా చూస్తే ఇది చెనుకంజకూడా కాదు, ఇది కాంగ్రెసుకు "గుర్తువర"మని చెప్పవచ్చు. స్వతంత్ర, జనసంఘాలు గెలిచినప్పటికీ, ఈ ఎన్నికలలో ప్రజలు జాతీయవాదం వైపు మొగ్గారని నా అభిప్రాయం. తత్ఫలితంగా, ఈ శక్తులు

ఇందిరా గాంధికి ప్రోద్బలమివ్వవచ్చు తాను ప్రధానిగా వున్న కొద్ది కాలంలోను అమె కొన్ని మంచి విధానాలను ప్రవేశపెట్టింది కాని. కాంగ్రెసులో వున్న కొన్ని శక్తులు ఆ విధానాలు అమలు జరగకుండా అడ్డుపుల్లలు వేస్తున్నాయి ఈ శక్తులన్నీ పూర్తిగా గుడిపిపెట్టుకుపోయినవని అనుకొనడానికి వీలులేదు. కాని, అమె కాలికి ఇదివరలోవలె బంధాలు వేయగలిగిన స్థితిలో ఈ శక్తులులేవు ఆశక్తులలో అగ్రేసరుడు ఇంకా పాటల్యంలో వున్నాడు. ఆయన మొరార్జీదేశాయ్‌అని వేరే చెప్పనక్కరలేదు.

ఈసారి శ్రీమతి గాంధి తిరిగి ప్రధాని అయితే—అలా కావాలని. కాగలదని నేను ఆశిస్తున్నాను—అమె వచ్చే అయిదు సంవత్సరాలు నిరాటంకంగాపరిపాలించగలదనడంలో సందేహం లేదు.

భారతీయ ప్రజాస్వామ్యం శక్తి

ఇప్పుడు బ్రిటిష్ పత్రికలు భారతీయ ప్రజాస్వామ్య శక్తిని గుర్తిస్తున్నాయి. భారతీయ ప్రజాస్వామ్యం పట్ల ఇప్పుడిప్పుడే ఇవి గౌరవాన్ని ప్రదర్శిస్తున్నాయి

ఎన్నికల సమయంలో అనేక లోపాలు ఉనికిగానాలు జరుగుతాయి. ఇండియాలో దౌర్జన్యాలు, గర్జంతులు జరుగుతున్నప్పుడు ఉనికిగానాలు ఎక్కువైనాయి. అప్పుడే ఆ "రాయి" సృష్టించిన వార్త వచ్చింది. ఇది కూడా గుర్తువరమనే నేను అంటాను. (ఇలా అంటున్నందుకు ఇందిరా గాంధి నన్ను అపార్థం చేసుకోదనుకుంటాను) ఆ "రాయి" ఇండియాలోని రౌడీలాన్నే అవహేళన పరచింది. ఇండియాలో ఎన్నికలు ప్రారంభమైన వన్న వార్త రాగానే ఇంకా ఏదో పెద్ద విశేషం జరిగిపోతుందని బ్రిటిష్ పత్రికలవారు ఆశించారు. అక్కడ ప్రజాస్వామ్యం కలుపుమైమై పోగలదని భావించారు చివరకు ఈ జ్యోతిష్కులే ఓడిపోయారు.

వీటన్నింటిలో చెప్పుకోదగిన ఉపాఖ్యానం ఢిల్లీలోని "లండన్ టైమ్స్" విలేకరి నెవిల్లీ మాక్స్‌వెల్‌ది. ఆయన ఇండియాలో ప్రజాస్వామ్యమే అంతం కానున్నదని. ఇవి చివరి ఎన్నికలని పేర్కొన్నాడు పాపం, ఆయన ఇప్పుడు చాలా భంగపాటు పొందాడు.

ఇప్పుడు ఉద్రిక్తత తగ్గింది. ఎన్నికల ఫలితాలు వచ్చాయి. మార్చి 12 వ తేదీన పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కొత్త నాయకుని ఎన్నుకోబోతున్నది. ఇక బ్రిటిష్ పత్రికలలో ఇండియాను గురించిన జోస్యాలు కూడా సద్దుమణుగుతాయి కాని మాక్స్‌వెల్ మాత్రం సద్దుమణగడు.

ఇండియాలో కులాలు: బ్రిటన్‌లో వర్గాలు

అయితే, ఈసారి ఆయన ఒక బ్రిటిషు జర్నలిస్టుతోనే తగాదా పెట్టుకున్నాడు. ఇండియా విషయాలలో బ్రిటిషు వ్యాఖ్యాతలలో నిపుణుడైన జాన్ గ్రిగ్ చేసినవ్యాఖ్యను మాక్స్‌వెల్ ఖండించాడు. బ్రిటన్‌లో "వర్గాల" కంటె ఇండియాలో "కులాలు" ఎన్నికలలో ఎక్కువపాత్ర వహించడం లేదని జాన్ గ్రిగ్ "గార్డియన్" పత్రికలలో వ్రాశాడట (నిజానికి ఇండియాలో "కులం" కంటె బ్రిటన్‌లో "వర్గం" హెచ్చుపాత్ర నిర్వహిస్తున్నదని చెప్పవచ్చు)

ఈ వారం "గార్డియన్"లో గ్రిగ్‌మాక్స్‌వెల్ విమర్శకు గట్టిగా జవాబు చెబుతూ ఇండియాకు తోహ్ల అర్పించాడు."

"ఇండియాలో సాంఘికార్థయానికి కులం బలవత్తరమైన అవరోధం, బ్రిటన్‌లో "వర్గం (క్లాస్) కూడ ఇలాంటిదే కాని. ఈ విషయాన్ని ఇక్కడి చాలామంది అంగీకరించరు. కుల వ్యత్యాసాల తొలగింపుకు భారతీయులు ప్రారంభించిన ఉద్యమం చాలాకాలం సాగవచ్చు నెమ్మదిగానే సాగవచ్చు. కాని, అది ప్రారంభమైన మాట నిజం. ఇప్పటికే అది కొంత విజయాన్ని సాధించింది కూడా. కాగా, ఇక బ్రిటన్‌లో "వర్గా" లకు వ్యతిరేకంగా జరిగే పోరాటం నిలిచి పోయింది."

"కుక్క కాటుకు..."

ఇండియాపట్లగల అభిమానంతో పాపం, కొందరు బ్రిటిష్ రచయితలు దాన్ని ఎత్తిపట్టడానికి చాలా తిప్పలు పడుతున్నారని కూడా శ్రీ మాక్స్‌వెల్ వాకాడు ఇందు ఆయన వుపయోగించిన పదజాలం "హౌస్ మెయిడ్స్ సిండ్రోమ్". అంటే విక్టోరియా రాణి కాలంలో గృహ పరిచారికలకు ఎక్కువ కాలం మోకాళ్ళపై కూర్చుని ఇంటిని పూర్తిగా తోటే సరిపోయేదే అందువల్ల వారి మోకాళ్ళువాచి, లావుగా వుండేవి.

ఈ విమర్శకు శ్రీ గ్రిగ్ జవాబు చెబుతూ ఇండియాపై బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు దురుద్దేశ్య పూరితంగాను, కసితో కూడినట్టిగాను వుంటున్నదని, కామెంట్రీ గా వలె ప్రపంచమంతా ఎచ్చగా వున్నదని భావించడం కంటె ఇండియాను గురించి వాస్తవాలను సేకరించడంలో తాను ఎంత కష్టమైనా పడగలనని పేర్కొన్నారు.

గ్రిగ్ వాఖ్య ఇక్కడి భారతీయులకు చాలా ఆనందం కలగించింది.

ఇండియాను బాగా అర్థం చేసుకుని, అధునిక ప్రపంచంలో దాని పాత్రను గుర్తించిన బ్రిటిష్ జర్నలిస్టు శ్రీ గ్రిగ్ ఒక్కడేనని చెప్పాలి.

నియంత స్టాలిన్ కుమార్తె పశ్చిమ రాజ్యాలలో ఆశ్రయాన్ని కోరినదా?

వాషింగ్టన్, మార్చి 10— కీర్తిశేషుడైన సోవియెట్ నియంత జోసెఫ్ స్టాలిన్ కుమార్తె ఎస్వెట్లానా ఇండియాలోని అమెరికా రాయబారి కార్యాలయం ద్వారా పశ్చిమ రాజ్యాలలో ఆశ్రయాన్ని కోరినట్టు నిన్న రాత్రి దౌత్యవర్గాలు వెల్లడించాయి.

ఆమె ఇటీవల రాయబారి కార్యాలయంలో ఆశ్రయాన్ని అభిలషించిందని వారు చెప్పారు. అయితే, అది ఏ తేదీన జరిగిందో తెలుపడానికి వారు నిరాకరించారు.

ఎస్వెట్లానాను అటు విమ్మట ఇండియానుంచి పంపివేసినట్టు, ఆమె ప్రస్తుతం రోమ్‌లో వుంటున్నట్టు తెలుస్తున్నది.

వాషింగ్టన్‌లోని విదేశాంగశాఖవారు ఈ వార్తపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. ఈ వార్తను అమెరికన్ రేడియో కేంద్రాలు నిన్న మొట్టమొదటగా ప్రసారం చేశాయి

ఎస్వెట్లానా 1925లో జన్మించింది. 1953లో స్టాలిన్ మరణించినప్పటి నుంచి ఆమెను గురించి చెప్పుకున్నవారు లేరు.

ఆమె తల్లి 1932లో చనిపోయింది. ఆమె మరణాన్ని అప్పటిలో కొందరు ఆత్మహత్య అని, మరి కొందరు హత్య అని చెప్పుకొనేవారు. స్టాలిన్ హయాంలో కొనసాగిన నియంతృత్వపు కార్యాన్ని ఆమె ప్రతిఘటిస్తూవుండేదని అనుకొనేవారు.

కచ్ జిల్లాలో రాజహంసలు

రాజ్‌కోట్, మార్చి 10— సరిహద్దు జిల్లా కచ్‌లో అనేక వేల రాజహంసలు గుమిగూడాయి ఇవి పరిసరంలోవున్న పరూప్ ప్రాంతం నుంచి వచ్చాయి.

రాణ్ ఆఫ్ కచ్‌లోని సుర్వారి గ్రామంలో అనేక వేల ఎత్తులు గుమిగూడడం కాన వచ్చింది

1965 లో పాకిస్తానీలు జరిపిన కాల్పుల వల్ల అసంఖ్యాకంగా పక్షులు మరణించాయి.

శ్రీ సుఖాడియాకు స్వస్థత

న్యూఢిల్లీ, మార్చి 10— గత బుధవారం రాత్రి నుంచి హృద్రోగంతో బాధపడుతున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు నేటి ఉదయానికి పూర్తిగా స్వస్థత కలిగిందని శ్రీ సుఖాడియాను అనుపత్రినుంచి రేపు విడుదల చేయగలనని తాను ఆశిస్తున్నట్టు వెల్లింగ్టన్ సర్వింగ్‌హోమ్ మెడికల్ సూపరింటెండెంట్ శ్రీ హెచ్ బి. లాల్ చెప్పారు.

పెత్తందారు

"నమస్కారంతో సరి"



మరి ఇద్దరు ఆంధ్రమంత్రుల ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, మార్చి 10— ఇద్దరు రాష్ట్ర మంత్రులు శ్రీ వి. బి. రాజు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ఢిల్లీ వెళ్ళారు. వారు కాంగ్రెసు పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో భారత రాజధానికి వెళ్ళినట్టు తెలుస్తున్నది

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఇదివరకే ఢిల్లీ వెళ్ళారు.

హర్యానాలో కొత్తప్రభుత్వం

శ్రీ దయాళ్ నాయకత్వాన 11మందితో కూడిన మంత్రివర్గం ప్రమాణస్వీకారం

చండీఘర్, మార్చి 10—

హరియానాలో శ్రీ భగవత్ దయాళ్ శర్మ నాయకత్వాన 11 మంది సభ్యులతో కూడిన కాంగ్రెసు మంత్రివర్గం నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసింది.

1968 సెప్టెంబర్ ఒకటవ తేదీన హరియానా రాష్ట్రం అవతరించింది.

శ్రీ దయాళ్ రెండవసారి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించారు.

పంజాబ్, హరియానాల గవర్నర్ శ్రీ ధర్మవీర రాజభవన్‌లో ముఖ్యమంత్రి చేత, ఎనమండుగురు కేబినెట్ మంత్రులచేత, ఇద్దరు సేటేమ్ త్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ దయాళ్ మొట్టమొదట హర్షధ్వనాల మధ్య ప్రమాణాన్ని స్వీకరించారు.

ఆయన తర్వాత మంత్రులు, స్టేట్ మంత్రులు వరుసక్రమాన్నిబట్టి పదవీ స్వీకారం చేశారు. పదకొండు మంది లో ఏడుగురు ఇంగ్లీషులో, మిగిలిన వారు హిందీలో ప్రమాణం చేశారు.

మంత్రులు వీరు: శ్రీ హరిద్వారిలాల్, శ్రీమతి ఓమ్‌ప్రభాజైన్, శ్రీ రిజాక్‌రామ్ శ్రీ దేవ్‌రాజ్ ఆనంద్, శ్రీ దళ్ సింగ్, శ్రీరామ్‌ధరిగిసుర్, శ్రీ రాజ్‌సింగ్, శ్రీ హరి సింగ్‌దాబ్రా.

శ్రీమతి ఓమ్‌ప్రభాజైన్, శ్రీ దేవ్‌రాజ్ ఆనంద్ శ్రీదళ్‌సింగ్‌లుపాత మంత్రివర్గ లో సభ్యులు.

స్టేట్‌మంత్రులువీరు: శ్రీ నిహాల్‌సింగ్, శ్రీ ప్రేమ్‌సుఖదాస్. వారిలో మొదటివారు పాత మంత్రివర్గంలో కూడా స్టేట్‌మంత్రి.

రాజభవన్ ఉద్యానంలో విరాడంబరంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తులు, పంజాబ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ డి. డి. ఖన్నా హర్యానా నుంచి ఎన్నికైన కొత్త శాసన సభ్యులు, ఉన్నతాధికారులు హాజరైనారు.

తన మంత్రివర్గంలో ముగ్గురు అయిదుగురు స్టేట్ మంత్రులను ఉపమంత్రులను చేర్చుకొనగలనని ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌దయాళ్ పత్రికా విలేకరులకు చెప్పారు.

హర్యానా పాతమంత్రివర్గంలో 16మంది మంత్రులు వుండేవారు.

రాష్ట్రపతిగా శ్రీ జాకిర్‌హుస్సేన్

ఎన్నుకోవడం బాగుంటుందని శ్రీ కుంజ్రూ సూచన

న్యూఢిల్లీ, మార్చి 10— ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకోవడం బాగుంటుందన్న సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని శ్రీహెచ్. యస్. కుంజ్రూ పేర్కొన్నట్టు చెప్పారు.

శ్రీ కుంజ్రూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, శ్రీ జాకిర్ హుస్సేన్ తన విధులను సమర్థవంతంగా, హుందాగా నిర్వర్తించారని, అయినను రాష్ట్రపతిగా ఎన్నుకుంటే మత రహిత లౌకిక, ప్రజాస్వామిక రాజ్యంగా భారతదేశం ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని పేర్కొన్నారు.

భారతదేశం గౌరవాన్ని ఇనుమడింపచేసిన డాక్టర్ రాధాకృష్ణన్ వారసుని ఎన్నిక విషయమై మామూలు పరిస్థితులలో తానేమీ చెప్పియుండేవాడిని కానని, కాని ఈ అంశం ప్రజల ముందుకు తేబడినది కనుక తాను తన అభిప్రాయం చెప్తున్నానని శ్రీ కుంజ్రూ పేర్కొనడం జరిగింది.

అగ్నిప్రమాదంలో అయిదేళ్ళ బాలుని దుర్మరణం

విజయనగరం తాలూకా గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—విజయనగరం తాలూకా గంగరాజపురం గ్రామంలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో అయిదేళ్ళ బాలుడు దుర్మరణం చెందాడు. ఏడువందల ఆవులు కూడా అగ్నికి ఆహారమయినట్టు పోలీసు శాఖకు చేరిన అధికార వార్త తెలుపుతున్నది.

ఒక శ్రీ ఇంట్లో పొయ్యి వెలిగించడంలో జరిగిన పొరపాటువల్ల ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది.

కింగ్‌కోఠీ అంతఃపుర సిబ్బంది రిట్రెంచ్‌మెంట్

ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొత్త నిజాం సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 — కింగ్‌కోఠీ అంతఃపురాన్ని పునర్వ్యవస్థీకరించి, దానిని నవీన పద్ధతులలో నిర్వహించే విషయం కొత్త నిజాం శ్రీ మీర్ బర్కత్ అలీఖాన్‌కు పెద్ద సమస్యగా పరిణమించింది.

కింగ్‌కోఠీ అంతఃపురంలో 14 వేల మంది సిబ్బంది వున్నారు. వీరందరి పోషణ భారాన్ని గత పెక్కు సంవత్సరాలుగా నిజాం నవాబు వహిస్తూవచ్చారు. వారందరికి సంవత్సరానికి మొత్తం కోటి రూపాయలు ఖర్చు అవుతున్నది.

ఇంకేకాకుండా రిటైరయిన ఉద్యోగులకు నిజాం నవాబు రు. అయిదు లక్షలను పింఛనుగా చెల్లిస్తున్నారు.

వర్గీయ నిజాం నవాబుకు సంవత్సరానికి రు 50 లక్షల భరణాన్ని ప్రభుత్వం చెల్లించింది. కాని కొత్త నిజాం ముఖరం జాకు ఇప్పుడు ప్రభుత్వం రు. 20 లక్షల భరణాన్ని మాత్రమే ఇస్తున్నది. అందువల్ల కింగ్‌కోఠీ సిబ్బందినందరికీ తనకు లభించే వ్యక్తిగత ఆదాయం నుంచి పోషించడం సాధ్యం కాదని కొత్త నిజాం భావించి, పెద్ద ఎత్తున ఉద్యోగులను రిట్రెంచ్ చేయాలని యోచిస్తున్నారు.

కొత్త నిజాం చీఫ్ సెక్రటరీ శ్రీ జహీర్ అహ్మద్ ఈ విషయాన్ని నేడు పత్రికల వారికి తెలియజేశారు

రు. 72 కోట్ల పెట్టుబడితో 52 ట్రస్టులను స్థాపించి నిజాం ఏర్పాటు చేసినప్పటికీ, ఆ ట్రస్టుల నుంచి లభించే వడ్డీని కింగ్‌కోఠీ అంతఃపురం ఖర్చులకు వినియోగించడానికి ఏటాటేసినందున సిబ్బంది రిట్రెంచ్‌మెంటు అనివార్యంగా కానవస్తున్నదని శ్రీ అహ్మద్ తెలియజేశారు.

కింగ్‌కోఠీ, అంతఃపురం, పునర్వ్యవస్థీకరణ, ఉద్యోగుల రిట్రెంచ్‌మెంటు వచ్చే నెలలో జరగగలదని ఆయన చెప్పారు.

లంచం పుచ్చుకొన్న నేరంపై మార్చి తొమ్మిదవ తేదీన ఒక ప్రొబేషనరీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసినట్టు రాజకోట వార్త.

చంద్రమండలానికి మానవుని పంపే కార్యక్రమం

1970 నాటికి సఫలం కాగలదని ప్రెసిడెంట్ జాన్సన్ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 10— 1970 నాటికి చంద్రమండలానికి మానవుని పంపడం సాధ్యం కాగలదని ఇప్పటికీ తాము ఆశిస్తున్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న తెలపారు.

అయితే, అనుకున్న చోటోగా లక్ష్యాన్ని సాధించగలమని తాను చెప్పజాలనని ఆయన అన్నారు.

ముగ్గురు రోదసీ యాత్రికుల ప్రాణాలను బలిగొన్న జనవరి 27 నాటి ఆపోలో నౌక విషాదోదంతం దృష్ట్యా అనుకొన్న తేదీలోగా లక్ష్యాన్ని సాధించడంలో ప్రతిబంధకాలు ఏర్పడగలవా అని ఒక విలేకరి ప్రశ్నించగా కార్యక్రమాన్ని యదాప్రకారం కొనసాగించగలమని తాను ఆశిస్తున్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ బదులు చెప్పారు.

అస్సాం గవర్నరుతో శ్రీచాలిహా చర్చలు

షిల్లాంగ్, మార్చి 10— అస్సాం ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేయనున్న శ్రీ పీమలా ప్రసాద్ చాలిహా నిన్న సాయంత్రం అస్సాం గవర్నరు శ్రీ విష్ణు సహాయ్‌ను రాజభవన్‌లో కలుసుకొన్నారు.

శ్రీ చాలిహా గవర్నరుతో గంట సేపు చర్చలు జరిపారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాలనే నిమిత్తం నేడు ఢిల్లీ వెళ్ళనున్న శ్రీ చాలిహా, 13వ తేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

15వ తేదీన జరుగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి ముందుగానే కొత్త మంత్రులు జాబితాను ఆయన గవర్నరుకు సమర్పిస్తారు.

జైపూర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

జైపూర్, మార్చి 10— జైపూర్‌లో కర్ఫ్యూను 12 వ తేదీవరకు పొడిగించారు.

రేపు ఉదయం 7.00 గంటల నుంచి 10.00 గంటలవరకు కర్ఫ్యూను సడలిస్తారు.

కర్ఫ్యూను సడలించిన సమయంలో అయిదుగురి కంటె హెచ్చుగా ఒకచోట గుమికూడరాదు

టునీసియా విదేశాంగమంత్రి మాంగి స్లిమెకు ఢిల్లీ పాలం విమానాశ్రయంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్ పాఠక్ స్వాగతం చెప్పారు.

27 నుంచి ఆర్.టి.సి. ఉద్యోగుల నిరాహార దీక్షలు

జీతంలో 30 శాతం పెంపుదలను కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 9—

మొత్తం వేతనంలో 30 శాతం తాత్కాలిక పెంపుదలగా మంజూరు చేయబడని పక్షంలో సమ్మె జరిపే విషయమై ఒక నిర్ణయాన్ని రోడ్దురవాణా సంస్థకు చెందిన 16 వేల మంది కార్మికులు వచ్చే నెలలో గైకొనగలరని ప్రకటించారు

ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ మద్దం మొహియుద్దీన్ నేడీ విషయాన్ని పత్రికల వారికి తెలియజేశారు. రూపాయి విలువ తగ్గింపు తదువాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున, ఉద్యోగులు తమ జీతంలో 30 శాతం మేరకు తాత్కాలికంగా పెంపుదల చేయాలని కోరుతున్నట్టు శ్రీ మద్దం ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లెక్కల పకారం రాష్ట్రంలో ధరల పెరుగుదల సూచికలో 1966 మార్చి నుంచి 1966 ఆగస్టు నెల మధ్య 25 పాయింట్ల మేరకు పెరుగుదల వున్నదని ఆయన చెప్పారు.

ఈ మూడు నెలల కాలంలో ధరల పెరుగుదల, రెండవ, మూడవ త్రైమాసికం కాలంలో మొత్తం ధరల పెరుగుదలకు సమానంగా వున్నట్టు ఎదిత మౌతున్నదని శ్రీ మద్దం చెప్పారు.

సమ్మె జరపడానికి ముందుగా, తమ కోర్కెల విషయమై అధికారుల దృష్టికి తెచ్చే నిమిత్తం ఆర్. టి. సి. డిపోల ఎదుటగా పడుచు వారీగా నిరాహారదీక్షలు జరపాలని నిర్ణయించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఈ నెల 27వ తేదీనుంచి ప్రతి డిపో వద్ద ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ సభ్యులు నిరాహార దీక్షలు ప్రారంభించగలరని వెల్లడించారు.

రెండు లారీల పట్టివేత

మైసూర్‌కు బియ్యం, శనగలు చేరవేస్తుండగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మహబూబ్‌నగర్, మార్చి 9— చింతపండు బస్తాల కింద ఇరవదివున్నర బస్తాల బియ్యాన్ని దాచి ఒక లారీలో తీసుకొని వెడుతుండగా అలంపూర్ చెక్‌పోస్టువద్ద గత ఆదివారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ రంగముని రెడ్డి పట్టుకున్నారు.

ఈ బియ్యాన్ని దొంగచాటుగా బెంగుళూరుకు చేరవేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి మైసూర్‌కు శనగలను చేరవేస్తున్న మరొక లారీని కూడా పట్టుకొనడం జరిగింది.

"పోతుకూచీయం" శతకం అంకితోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 — శ్రీ పోతుకూచి సాంబశివరావు రచించిన అటవెలది శతకం "పోతుకూచీయం" 16 వ తేదీ సాయంత్రం అడుగూర గంటలకు శ్రీ శ్యామయ్యగారికి అంకిత మీయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ వనల సూర్యచంద్రరావు అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ అరిపిరాల విశ్వం గ్రంథ పరిచయం చేస్తారు.

సిక్కిం, భూటాన్‌లలో భారత రాజకీయ అధికారి

న్యూఢిల్లీ, మార్చి 10—కొలాలంపూర్‌లోని భారతదేశపు హైకమిషనర్ శ్రీ ఎస్ బాలచంద్ర మీనన్ సిక్కిం, భూటాన్‌లలో భారత రాజకీయ అధికారిగా నియమితులైనారు.

కేంద్ర నాయకత్వం ఎన్నిక సమస్య

తొలి వార్తలు

న్యూఢిల్లీ, మార్చి 9— కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశాలు తగ్గిపోతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నేడు కూడా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మురార్జీదేశాయిలను వేరువేరుగా కలుసుకుని సంప్రతించారు

కాంగ్రెస్ అధ్యక్షునితో పదిహేను నిమిషాలపాటు సంప్రతించిన ప్రధాని శ్రీమతి గాంధి పత్రికలవారికి తమ సంప్రతింపుల సరళిని గురించి ఏమాత్రం వెల్లడిచేయలేదు.

నాయకత్వానికి పోటీ జరుగుతుందా అని నేడు వున్న పత్రికలవారు అడుగగా శ్రీమతి గాంధి జరుగనివ్వుతో అవ విషయాన్ని అడుగవద్దన్నట్టు చూపుడు వ్రేలితో సంజ్ఞ చేశారు.

కాంగ్రెసు అధ్యక్షులు కూడా ఇంకా ఇట్టి ఆశనే కల్గి ఉన్నారు. ఇంకా చివరి చెందలేదు. తిరిగి కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనప్పుడు కేంద్ర నాయకత్వం సమస్య మీద చర్చించబడుతుంది.

"ఈ అంశాన్ని కాంగ్రెస్ కార్యవర్గం చర్చించడం ఎంతవరకు సమంజసం" అని ప్రశ్నించగా "ఎందుకుకాదు" అని శ్రీ కామరాజ్ సమాధానమిచ్చారు. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఏ అంశమైనా చర్చించవచ్చునని చెప్పారు కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరుగుతుందా పడటానికి ప్రధాని కారణం బయటపడకుండా సాధించాలని భావించడమేనని వివరించారు. శ్రీ మురార్జీ దేశాయ్ కూడా మార్చి 12 వ తేదీ ఉదయం 11 గంటలవరకు ఏకగ్రీవపు ఎన్నికకై అభిప్రాయాన్ని కల్గి ఉండవచ్చునని అన్నారు. కాంగ్రెస్ కార్యవర్గం నాయకత్వం సమస్యపై ఏమైనా నిర్ణయం తీసుకుంటే దానికి తప్పక కట్టుబడి ఉంటానని శ్రీ దేశాయి తెలిపారు.

నాయకత్వం ఎన్నిక ఏకగ్రీవంగా జరుగాలన్న కాంగ్రెస్ అధ్యక్షుని కోర్కెను తాను దృష్టిలో ఉంచుకున్నారని శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు.

ఢిల్లీలో పెరుగుతున్న రాజకీయ సంచలనం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నికకై ఇంకా రెండు రోజుల వ్యవధి మాత్రమే వున్నది. భారత రాజధానినగరంలో ప్రతిదారు ఈవిషయమే చర్చిస్తున్నారు.

ఈ వ్యవహారంలో ప్రధానపాత్రధారులగు శ్రీ కామరాజ్, శ్రీమతి గాంధి, శ్రీ మురార్జీ దేశాయిలను ఎంతోమంది కలుస్తూ వారి మనస్సులోని అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలోని వివిధ కాంగ్రెస్ నాయకులు ఇండ్లముందు నిలబడే ప్రయోటేటు టాక్సీల కార్ల సంఖ్య పెరుగుతున్నది. కాంగ్రెస్ నాయకులను దర్శించేవారిలో పెద్ద వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలూ వున్నారు. పత్రికా ప్రతినిధులతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడేప్పుడు వీరుకూడా అనక్తితో అభిప్రాయాలను చిన ప్రయత్నిస్తున్నారు.

పత్రికలవారు వేసే ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పడం నాయకులకు కష్టమైపోగా వారి ముఖ కళవళికలను బట్టి వారి భావాలను గ్రహించడానికి పత్రికలవారు ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యమంత్రుల చర్చలు

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, రాష్ట్రాలముఖ్యమంత్రులు నేడుఢిల్లీలో పెక్కుమార్లుచర్చలు జరిపారు. ఈ మూడు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు కేంద్రనాయకత్వం విషయమై సమష్టిగా పనిచేసేటట్టు చేయడానికి ఈ చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది.

463 సభ్యులుగల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ఈ మూడు రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు 36 మంది రాజ్యసభ్యులతో సహా 127 మంది వున్నారు.

నేటి ఉదయం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సమావేశంలో నాయకత్వ ఎన్నిక సమస్య రాగలదని భావించి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు—శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి. వి. నాయక్ శ్రీ ఎస్. నిజలింగప్పలు - విన్నరాత్రి పెక్కుసార్లు ప్రధాని ఎన్నిక విషయమై చర్చలు జరిపారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మొదట శ్రీ నాయక్, శ్రీ నిజలింగప్పలను వేర్వేరుగా కలుసుకొని చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం శ్రీ సంజీవరెడ్డి నివాసానికి వెళ్ళి ఆయనతో 45 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

పార్లమెంటరీ పార్టీలోని 46 మంది సభ్యులు విడిపోకుండా, సమష్టిగావుండాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి మిక్కిలి ఆతురత చెందుతున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్రలోని పార్లమెంటు సభ్యులు ఎట్టి వరతులు లేకుండా శ్రీమతి ఇందిరాగాంధిని బలపరుస్తున్నారని, అదే విధంగా మహారాష్ట్ర సభ్యులు కూడా అమెనే బలపరుస్తూన్నారని తెలుస్తున్నది. కాని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేటి సాయంత్రం చేసిన ప్రకటన ప్రచారం మురార్జీ దేశాయికి ప్రధానితనపై గల స్థానాన్ని ఇవ్వాలన్న వరతుపై శ్రీమతి ఇందిరాగాంధిని అయన బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది.

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్ బలం

223 అని శ్రీ గుప్త ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9 — యు. పి కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలో 24 మంది ఇండిపెండెంట్లు చేరడానికి నిర్ణయించుకొనడంతో తమపార్టీకి మెజారిటీ లభించిందని యు. పి. కాంగ్రెసీ లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా నేడు ప్రకటించారు.

రిపబ్లికన్ పార్టీ స్వతంత్ర పార్టీ టికెట్లపై శాసనసభ్యులలో పోటీచేసి గెలచిన ఇండిపెండెంటు కొందరు కాంగ్రెస్‌లో చేరనిర్ణయించారు.

యు. పి. శాసనసభ 425 స్థానాలలో కాంగ్రెస్ బలం 223 ఉన్నదని. ఇది కావలసిన సాధారణ మెజారిటీకన్న ఏది అధికమని శ్రీ గుప్తా తెలిపారు.

జైపూరు కాల్పులపై న్యాయవిచారణ

జైపూర్, మార్చి 10—జైపూర్‌నగరంలో ఈ నెల ఏడవ తేదీన జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణకు జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేశారు.

కాల్పులపై న్యాయ విచారణ జరిపే బాధ్యతను అప్పగించబడిన అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎం. తెవిడ్ తగు వివేచనను పక్షంరోజులలోగా సమర్పించవలసి వున్నది.

అసెంబ్లీలో మరొక ఇండిపెండెంట్ల వర్గం

శ్రీ బెజవాడ పాపిరెడ్డి నాయకత్వాన ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9—రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన ఇండిపెండెంట్ సభ్యులలో కొందరు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నాయకత్వాన ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. శ్రీ పాపిరెడ్డి నెల్లూరు జిల్లానుంచి ఇండిపెండెంట్‌గా అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

వరంగల్లు నుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ టి. ఎస్. మూర్తి ఈ ఇండిపెండెంట్ల వర్గానికి కన్వీనరుగా వ్యవహరిస్తారు.

ఆయిల్ ఇంజన్లు విద్యుచ్ఛక్తి మోటార్లకై ఋణాలు

నల్లగొండ మార్చి 9—జిల్లా స్థాయిలో నేడ్యపు నీటి వనరులను పెంచే కార్యక్రమం క్రింద రైతులు ఆయిల్ ఇంజన్లు విద్యుచ్ఛక్తి మోటార్లు కొనుక్కొనేందుకు ఋణాలుగా ఇవ్వడానికై రు. 572 చేలను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఎం.ఎం. హుసేన్ జిల్లా వ్యవసాయ స్థాయి సంఘానికి అధ్యక్షత వహిస్తూ మంజూరు చేశారు.

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఈనెల 10 వ తేదీ నుంచి ఢిల్లీలో సమావేశమై విభిన్న రాష్ట్రాలలో ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గాలవల్ల అనుసరించవలసిన విధానాన్ని రూపొందించగలదని పి.ఎస్.పి. అధ్యక్షుడు ఎస్.జి. గోరే తెలిపారు.

క్వారీ కార్మికులకు కనీసవేతనాలు

సలహానిచ్చే నిమిత్తం ప్రభుత్వంచే కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ మార్చి 9 — రాళ్ళు పగులగొట్టడం, రాళ్ళకోత పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులకు, క్వారీ కార్మికులకు కనీస వేతనాలను సవరించే విషయమై సలహా ఇచ్చే నిమిత్తం ఒక కమిటీని ప్రభుత్వం నియమించింది.

గుంటూరుజిల్లాకు చెందిన రిటైర్డు ఇంజనీరు శ్రీ కె. నారాయణరావు చైర్మన్‌గా నియమింపబడిన ఈ కమిటీలో మొత్తం తొమ్మిది మంది సభ్యులున్నారు.

కమిటీలో చక్కిన సభ్యులు:- బి. ఆదినారాయణ (కాసన మండలి సభ్యులు), టి. బాలకృష్ణయ్య (చిత్తూరు). బి.అర్.లక్ష్మయ్య (రాళ్ళవ్యాపారి), నిడిందరాబాదు) పి. బి. రెడ్డి (హైదరాబాదు), మాజీల్ అర్కే (హైదరాబాదు) డాక్టర్ పి. రామచంద్రయ్య (బి. ఎస్. టి. యు. సి. నాయకుడు) ఎమ్. నాగిరెడ్డి (ఆంధ్రసిమెంట్ కంపెనీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు), కె. వెంకటేశం

ఈ కమిటీ తన నివేదికను ఏప్రిల్ నెలాఖరుకు సమర్పించబడగలదని తెలుస్తున్నది.

మణిపూర్‌లో కాంగ్రెస్‌కు మెజారిటీ లభ్యం

ఇంఫాల్, మార్చి 9 — ముప్పది స్థానాలుకల మణిపూర్ శాసనసభలో 16 స్థానాలను కాంగ్రెసు గెలుచుకుంటం ద్వారా మణిపూర్ కాంగ్రెసు ఖచ్చితమైన మెజారిటీని సంపాదించింది.

నేటిరాత్రికి ఎనిమిది గంటల వరకు మణిపూర్ అసెంబ్లీకి ప్రకటించబడిన ఫలితాలలో వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

మొత్తం30 స్థానాలలో 29 స్థానాల ఫలితాలను ప్రకటించారు. వాటిలో కాంగ్రెసుకు 16, ఎస్.ఎస్.పి.కి మూడు. మిత వాద కమ్యూనిస్టులకు ఒకటి. ఇండిపెండెంట్లకు తొమ్మిది స్థానాలు లభించాయి.

విజయవాడలో సాహిత్య గోష్ఠి

విజయవాడ, మార్చి 10—మొన్న సాయంత్రం స్థానిక పున్నమ్మతోట కల్పరల్ క్లబ్బువారు ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీమతి ఓటూరి లక్ష్మీకాంతమ్మ "ప్రాచీన సాహిత్యం" అనే అంశంపై ఉపన్యసించారు. ప్రారంభంలో కుమారి వింజమూరి లక్ష్మి శ్రీమతి లక్ష్మీకాంతమ్మను పరిచయంచేశారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తమ ప్రసంగంలో మన ప్రాచీన సాహిత్యం భారతీయ సంస్కృతిని తెలియచేయడమేకాక, మంచిని, చెడును స్పష్టంగా చూపి పతితలలో జ్ఞాన బోధను చేసే విధంగా వున్నదన్నారు.

మన ప్రాచీన కార్యక్రమములు మనవాళ్ళయములో సంఘోపకరమైన సందేశాలు ఇచ్చారని, ఈ నాడు ప్రాచీన సాహిత్యం నుంచి గ్రహించి, అవరించవలసినది ఎంతో వున్నదని ఆమె చెప్పారు.

భవనాల నిర్మాణంలో ఉన్నత ప్రమాణాలు

నెలకొల్పాలని ఢిల్లీ గోష్ఠిలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 9—

భవన నిర్మాణ పరిశ్రమలో ఉన్నత ప్రమాణాలను పెంపొందించవలసినదిగా కేంద్ర సాంకేతికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య నేడు ఉద్బోధించారు

భవన నిర్మాణ కార్యక్రమంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా ధరలను తగ్గించవలసిందిగా ఆయన కోరారు.

ఈ విధమైన చర్యలవల్ల భవన నిర్మాణ పరిశ్రమలోని ఉత్పత్తులకు కావలసినంత మార్కెట్ దొరకగలదని, ఇంతే కాకుండా జాతీయాభివృద్ధికి కూడా దోహదం చేయగలదని అన్నారు

"భవన నిర్మాణంలో ప్లాస్టిక్స్ వినియోగం"పై జాతీయ భవనాల నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ రఘురామయ్య పై విధంగా అన్నారు.

ఔషధారక కొరత, అవసరమైన ముడి సామగ్రి దేశంలో లభ్యం కాకపోవడం మున్నగు ప్రధాన సమస్యలు దేశంలో పారిశ్రామికాభివృద్ధికి అడ్డంగా నిలిచాయని ఆయన అన్నారు.

దీనాభివృద్ధి కృషిలో ప్లాస్టిక్స్ తయారీ పరిశ్రమకు కూడా ప్రాధాన్యం వున్నదని శ్రీ రఘురామయ్య అన్నారు.

కేంద్ర గృహ నిర్మాణశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కిషన్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. ఆయన కూడా ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, భవన నిర్మాణ పరిశ్రమలో ప్లాస్టిక్ సామగ్రిని ఎక్కువగా వినియోగించే నిమిత్తం వాటిని తక్కువ ధరలో తయారు చేయడానికి వీలయే సూతన పద్ధతులను ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు పరిశోధించాలని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 9— కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కలుసుకున్నారు.

మాజీ హోంమంత్రి శ్రీ జి.ఎల్. నందా కూడా శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షునితో పదిహేను నిమిషాలు సంప్రతించారు. పత్రికా ప్రతినిధులు సంప్రతింపుల వివరాలనుగురించి అడుగగా ప్రధాని చెప్పనిరాకరించారు. "మీరు మురార్జీ దేశాయ్‌ని కలుసుకుంటారా? అని అడుగగా "తెలియదని" సమాధానమిచ్చారు.

నేటి సాయంత్రం శ్రీ జగజీవన్‌రామ్ కూడా కాంగ్రెసు అధ్యక్షునికలుసుకునే విమాల్లాడారు. అరగంటసేపు ఆయనవద్ద ఉన్నారు. నాయకత్వ సమస్యనే ఆయన చర్చించారని తెలుస్తున్నది.

ఇంద్రప్రస్థ థర్మల్ విద్యుత్ కేంద్రం

అయిదవ యూనిట్ నిర్మాణానికి మంత్రి ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 9 — ఉత్తర ప్రాంతంలో విద్యుచ్ఛక్తి కొరతను నివారించడానికై వెంటనే ఇంద్రప్రస్థ థర్మల్ విద్యుత్ కేంద్రం అయిదవ యూనిటును నెలకొల్పాలని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు ఆదేశించారు.

నేటి ఇంద్రప్రస్థ థర్మల్ కేంద్రాన్ని సందర్శించిన తర్వాత ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించారు.

ఇప్పుడు ఈ కేంద్రంలో నాలుగవ యూనిట్ నిర్మాణం దాదాపు పూర్తి అయినందున దానిలో నియమించిన సిబ్బందిని తగ్గించాలని అధికారులు సంకల్పించారు.

కాని వారిని అయిదవ యూనిట్ నిర్మాణం పనికి వినియోగించాలని డాక్టర్ రావు ఆదేశించారు.

యు. పి. లో ప్రభుత్వం ఏర్పాటు

కాంగ్రెసు తొందరపడరాదని సాదిక్ అలీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 9— కాంగ్రెసు కేంద్రపార్లమెంటరీ బోర్డు లో

గొట్టంబావుల కార్యక్రమాల అమలుకు ప్రత్యేకశాఖ

ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి శ్రీ సిద్దారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 10—

రాష్ట్రంలో గొట్టం బావుల కార్యక్రమాలను అమలుచేయడానికి ఒక ప్రత్యేకశాఖ వుండాలన్న ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలించగలదని మధ్యతరహా, చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమాల శాఖ మంత్రి శ్రీ ఎస్ సిద్దారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

ఒరిస్సా నూతన ప్రభుత్వంలో మంత్రిగా నియమించబడిన ఆంధ్ర ప్రముఖులు శ్రీ నూతక్కి రామశేషయ్య

ఈ ప్రతిపాదనకు తుది మెరుగులు ఇచ్చిన తర్వాత ఆమోదం నిమిత్తం రాష్ట్ర మంత్రివర్గానికి సమర్పిస్తామని ఆయన చెప్పారు.

ప్రత్యేక కార్యదర్శి శ్రీ జి. నరసింహారావుతో ఈవిషయమై శ్రీ సిద్దారెడ్డి చర్చలు జరిపారు.

గొట్టం బావులకార్యక్రమాలశాఖ రాష్ట్రంలో వున్న భూగర్భ జలసంపద విషయమై జరిగే ఎరిశీలనల వ్యవహారాలను చూస్తుందని ఆయన తెలిపారు.

కృష్ణా, గోదావరి తదితర నదులన్నింటిలోను లభ్యమయ్యే జలకాలు ఎదిరెట్లెక్కువగా భూగర్భ జలసంపద వున్నదని, రాష్ట్రంలో భూగర్భ సంపద వినియోగానికి ఒక సమగ్ర ఎత్తకం రూపొందింపబడవలసిన్నదని ఆయన చెప్పారు.

శ్రీ సిద్దారెడ్డి 12 వ తేదీన ఖమ్మం వెడతారు. ఖమ్మం జిల్లాలో అయిదురోజుల పాటు పర్యటిస్తారు. ఖమ్మం, భద్రాచలం పట్టణాలు, రైల్వాయి కొత్తగూడెం, చెర్ల, ఇ వెంకటాపురం, బూర్గంపాడ్, అమ్మపరం, కోకునూరు రుద్రకోట, వేలేరుపాడు, కొత్తగూడెం, అన్నారుగూడెం, ఎ, కల్లూరు, మధిర, జమలాపురం రేమిడిచెర్ల, ఎర్రుపాలెం, బనిగండ్లపాడులను ఆయన తమ పర్యటన సందర్భంలో సందర్శిస్తారు.

ఆయన హైదరాబాద్‌కు 17 వ తేదీ ఉదయానికి తిరిగి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ధాన్యం రవాణాపై ఆంక్షలు

మద్రాసు ప్రభుత్వం చర్య

మద్రాసు, మార్చి 10— మద్రాసు రాష్ట్రం నుంచి పొరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలు అక్రమంగా రవాణా కావడాని నిరోధించడానికి గస్తీవర్యలను మరింత కట్టుదిట్టం చేసే నిబంధనను ఆంధ్ర ప్రదేశ్ మైసూరు సరిహద్దులకు విస్తరించ జేసినట్టు ఆహార మంత్రి శ్రీ కె. ఎ. మధిళగన్ నేడు విలేకరులకు చెప్పారు.

కేరళతో మద్రాసు సరిహద్దును బంద్ చేస్తూ, ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వు చేసింది. మద్రాసునుంచి పొరుగు రాష్ట్రాలకు జరిగే అక్రమపు రవాణాను నిరోధించడానికి పూర్తి కట్టుదిట్టాలు చేశామని ఆయన అన్నారు.

రైళ్ళద్వారా, లారీలద్వారా పొరుగు రాష్ట్రాలకు ఆహారధాన్యాలు అక్రమంగా రవాణా చేయడాన్ని సమర్థంగా నిరోధించడం ప్రభుత్వం అభిమతమని ఆయన పేర్కొన్నారు.

ఏలూరులో నీటిఎద్దడి నివారణకు కృషి

తమ సన్మాన సభలో కొత్త శాసనసభ్యుని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, మార్చి 10 — పశ్చిమ గోదావరిజిల్లా మరుంట్సు ఛాంబర్స్‌వారు మొన్న శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీ మూలే వెంకటనారాయణను సన్మానించారు. సన్మానసభకు ఛాంబర్ ప్రెసిడెంటు శ్రీ నేళ్ళ రాజా అధ్యక్షత వహిస్తూ శ్రీ వెంకటనారాయణ వర్తకశ్రేణికి చెందిన కార్యకర్త అని తమ సమస్యలను ఎరిష్కరించడంలో ఆయన తగు శ్రద్ధ గైకొనగలరని ఆశిస్తున్నామని అన్నారు.

ఛాంబరు కార్యదర్శి శ్రీ కనిగొళ్ళ రామారావు, శ్రీ కాకి రామారావు, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ శంకరరావు దేశాయ్ ప్రభృతులు శ్రీ వెంకటనారాయణ గుణగణాలను ప్రశంసించారు.

శ్రీ వెంకటనారాయణ సమాధానమిస్తూ తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ముఖ్యంగా పట్టణంలోని నీటి ఎద్దడి, పారిశుద్ధ్యాల విషయాలలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఏర్పాట్లు చేయించగలనని వాగ్దానం చేశారు.

చాంబరు తరపున శ్రీ వెంకటనారాయణకు వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఏనతి పత్రాన్ని సమర్పించారు.

ఏలూరు రైస్‌మిల్లర్సు అసోసియేషన్ వారుకూడా వేరుగా శ్రీ వెంకటనారాయణను సన్మానించారు. శ్రీ చలువాది రామనుబ్బయ్య ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు లింగమల్లునే ప్రసాదు వేరెళ్ళ రాజా, కనిగొళ్ళ రామారావు ప్రభృతులు బియ్యం వర్తకులను ఎదుర్కొంటున్న అనేక సమస్యలను శాసనసభ్యునిగా తగు శ్రద్ధతో పరిశీలించి పరిష్కరించగలరని భావిస్తున్నామని అన్నారు.

సంఘం తరపున శ్రీ వెంకటనారాయణకు వినతిపత్రం సమర్పించారు.

హైదరాబాద్, మార్చి 10— ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గవర్నమెంటు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీ రాములు కుమారుడు శ్రీ ఎ. శ్రీనివాసరావు వివాహమహోత్సవం సందర్భంలో మొన్న సాయంత్రం "టుల్జా భవన్" వద్ద ఏర్పాటుచేసిన విందుకు అధికారులు, ఉద్యోగులు, ఇతరులు పెక్కుమంది హాజరయ్యారు. విందు జరిగిన తదుపరి నాదస్వరం, సంగీత కచ్చేరీ ఏర్పాటు చేయబడినాయి. అతిథులను శ్రీ ఎ. శ్రీరాములు, ఇతరులు ఆహ్వానించారు.

రష్యా రక్షణశాఖ ఉపమంత్రి మార్షల్ జుకోవ్ (కూర్చున్నవారిలో ఎడమ నుంచి రెండవ వ్యక్తి) ఆగ్రాలో తాజ్‌మహల్‌ను సందర్శించినప్పటి చిత్రం

రాష్ట్ర మంత్రుల లంచగొండితనంపై దర్యాప్తు

స్వతంత్రపార్టీ కోరనున్నదని శ్రీ రాజగోపాలనాయుడు వెల్లడి

హైదరాబాద్ మార్చి 10— ఆంధ్రప్రదేశ్‌లో మంత్రుల లంచగొండితనంపై దర్యాప్తు జరిపడానికి ఒక సంఘాన్ని నియమించాలని స్వతంత్రపార్టీ కోరగలదని రాష్ట్ర స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు నేడిక్కడ పత్రికా విలేకరులతో గోష్ఠిలో వెల్లడించారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో మంత్రులు, అధికారపక్షం చేసిన అధికార దుర్వినియోగాన్ని తన పార్టీ వేలెత్తి చూపెట్టగలదని ఆయన తెలియజేశారు

స్వతంత్ర లెజిస్లేచర్‌పార్టీ సమావేశం 17 వ తేదీన ఇక్కడ జరుగుతుందని శాసనసభలో తమ పార్టీ సభ్యులు ఏ వైఖరిని వహించాలో అప్పుడు నిర్ణయిస్తామని ఆయన చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లా మెట్ట ప్రాంతాలలో నీటి ఎద్దడి

తాడేపల్లిగూడెం, మార్చి 10— పశ్చిమ గోదావరిజిల్లాలోని మెరక ప్రాంతాలలో మరొకసారి మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనవలసివస్తున్నది. తాడేపల్లిగూడెం పట్టణ లోనగ ప్రాంతంలో కూడా ఇటువంటి పరిస్థితే నెలకొనివున్నది.

నలజర్ల, భీమడోలు, ద్వారక తిరుమల నమీప ప్రాంతాల నుంచి కూడా నీటి ఎద్దడిని గురించిన వార్తలే వస్తున్నవి.

దూబచర్లు ఎమీపంలోగల కొత్తగూడెం, అయ్యారకలను స్థానికతహశీల్దారు శ్రీ పి. సుబ్బారావు సందర్శించారు

స్థానిక మునిసిపల్ ప్రాంతంలోని ప్రజలకు ఉపయోగపడే బావులతో సహా అన్ని బావులను ప్రభుత్వ ఖర్చులతో మరమ్మత్తులు చేయాలని ఎత్తిన గోదావరిజిల్లా కలెక్టర్ కోరుతుండగా అటువంటి బావులను ఇక్కడి పురపాలకసంఘం అధికారులు అగ్రద్ధ చేయడం జరుగుతున్నది.

కనీస ప్రజావసరాలకు సంబంధించిన రక్షిత మంచినీటి సప్లయివంటి సౌకర్యాలను కూడా కలుగ చేయడంలో స్థానిక పురపాలక సంఘ విఫలమవుతున్నది.

నీటి గొట్టాలు బ్రద్దలైన కారణంగా రాయచూరు పట్టణం మంచినీటి ఎద్దడికి లోనైనట్టు తెలియవచ్చింది.

ఇండియాకు ఇతోధికంగా ఆహారధాన్యాల సరఫరా

జాన్సన్ పథకానికి దిగువసభ ఆమోదం

వాషింగ్టన్, మార్చి 10—

ఇండియాకు అత్యవసర ప్రాతిపదికపై మరింతగా ఆహారధాన్యాలను సప్లయిచేయాలన్న ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదనను బలపరచే తీర్మానాన్ని నిన్న అమెరికా ప్రజాప్రతినిధుల సభ ఆమోదించింది

ఈ తీర్మానానికి అనుకూలంగా 310 మంది వోటుచేయగా, వ్యతిరేకంగా 93 మంది వోటుచేశారు.

ఈ తీర్మానం ఇక సెనెట్‌ముందుకు వెడుతుంది. ఇదివరకే సెనెట్‌లో పెక్కుమంది ఈ తీర్మానాన్ని బలపరచారు.

ఇండియాకు ఆహారధాన్యాలనుసహాయం చేయడానికి ఉద్దేశించిన పథకాలలో ఇది ఉత్తమమైనదన్న అభిప్రాయాన్ని వ్యవసాయ ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ డబ్ల్యు. ఆర్. పాగ్ వ్యక్తపరచారు.

అన్యదేశాలనుంచి కూడా ఇండియాకు సహాయం లభించడానికి ఇది దోహదకారి కాగలదని, దీని ప్రకారం ఇండియా స్వశక్తిని పెంపొందించుకొనవలసి రాగలదని ఆయన పేర్కొన్నారు.

కాగా శ్రీ హెచ్. ఆర్. గ్రాస్ (రిపబ్లికన్) మాట్లాడుతూ వియత్నాం యుద్ధంలో ఇండియా సేనలు అమెరికాకు తోడ్పడే అవకాశాలు కానరావడం లేదన్నారు.

ఇండియాకు ఆహారధాన్యాలు పంపడం కోసం అధిక పన్నుల భారాన్ని వహించే అమెరికన్ పౌరులపై స్వారీచేయడం మానవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.

శ్రీ రాబర్టు డోర్ (రిపబ్లికన్-నాన్సస్) తీర్మాన ప్రతిపాదకుడుగా మాట్లాడుతూ, ఇండియా ఆహారావసరాలను తీర్చడంలో అమెరికాప్రధానపాత్రవహిస్తున్నదనితెలిపారు

పోటీకి మురార్జి నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ దేశాయ్: ఆయనతో నాకెట్టి వివాదం లేదు.

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మీరు పోటీ చేస్తున్నారా?

జవాబు: దేశ శ్రేయస్సు పార్టీ శ్రేయస్సు కంటె ముఖ్యమని నేను భావిస్తున్నాను. ఎవరైనా రాజీ పడవచ్చు ప్రయోజనం వున్నదంటె. ప్రయోజనం లేదని భావిస్తే తన కర్తవ్యంగా భావించ కృషి చేయాలి.

"ఈ కిష్ట పరిస్థితిలో" పోటీ చేయడం తన కర్తవ్యంగా భావిస్తున్నట్టు ఆయన ఎవరించారు.

తనకు సూచించిన ప్రతిపాదనలు అవరణ సాధ్యమైనవిగా తాను భావించలేదని ఆయన అన్నారు.

కొన్ని వాణిజ్య సంస్థలు తాను ప్రధానిగా ఎన్నిక కారాదని కోరుతున్న విషయం తనకుతెలుసునని ఆయన అన్నారు.

అయితే విదేశ ప్రభుత్వాలు ఈ విషయంలో జోక్యం కలుగజేసుకొంటున్న విషయం తనకు తెలియదని ఆయన అన్నారు వాణిజ్య సంస్థల పేర్లు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

ఏ రాష్ట్రాలు బలపడుతున్నాయి అని ప్రశ్నించగా, వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

ఇంతకుపూర్వం ప్రధాని ఇందిరా గాంధి శ్రీ కామరాజ్, శ్రీ మురార్జి దేశాయ చర్చలు విఫలమైనవి.

కేంద్రమంత్రివరంలో ద్వితీయస్థానం శ్రీ మురార్జికి యివ్వడానికి శ్రీమతి ఇందిరా గాంధి ఈ సందర్భంలో సమ్మతించినట్టు తెలుస్తున్నది.

శ్రీ మురార్జి దేశాయ్ ఎట్టి ప్రజాహ్మాయ ప్రతిపాదనలు చేయలేదని తెలుస్తున్నది

కాంగ్రెసు అధ్యక్షుల ఎట్టి సలహానైనా యివ్వారా అని ప్రశ్నించగా, శ్రీ మురార్జి జవాబు చెబుతూ సలహా సలహాగానే తీసుకోవాలని, ఆదేశం వేరు అని అన్నారు.

పోటీ జరగడానికి ఎవరు కారణం అని ప్రశ్నించగా, శ్రీ మురార్జి జవాబు చెబుతూ "విధి" అని అన్నారు.

కొన్నివాణిజ్యసంస్థలతో మీ సంబంధాలు దెబ్బ తిన్నవా?

శ్రీ మురార్జి: నన్ను నిందించే వారిలో కూడా నా సంబంధాలు బాగానే వుంటాయి. ఎవరిపైనా ద్వేష భావంతో వ్యవహరించ అనే విషయంలో నాకు విశ్వాసం లేదు.

వాణిజ్య సంస్థలకు పార్లమెంటుసభ్యులు అందుబాటులో వుంటారని తాను విశ్వసించడం లేదని ఆయన అన్నారు.

కొన్ని విదేశసంస్థలకు కూడా ఆసక్తి వున్నమాట నిజమేనా అని ప్రశ్నించగా, నాకట్టి సహచారం అందలేదని ఆయన అన్నారు మీరు పెక్కు విషయాలు వింటూ వుంటారు. అయితే నావద్ద ఆధారాలులేవు. సత్యం జయిస్తుందని నేను విశ్వసిస్తాను అని ఆయన అన్నారు.

రాజకీయాధికారాన్ని పెద్ద వాణిజ్యసంస్థలు హస్తగతం చేసుకోవాలని కోరుతున్నాయని భావిస్తారా?

జవాబు: రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొనే శక్తి సామర్థ్యాలు వాటికి లేవు ఆ సంస్థలంటే నాకు భయంలేదు.

అయితే ప్రజాస్వామ్యంలో ఈ ధోరణి ప్రమాదకరం" అని అన్నారు.

ప్రశ్న: మధ్యంతరపు ఎన్నికలకు అవకాశం వున్నదా?

జవాబు: ప్రభుత్వం వ్యవహరించే పరిస్థితిపై ఇది ఆధారపడి వుంటుంది. ఇప్పుడే ఎవరూ ఏమీ చెప్పజాలము. మధ్యంతరపు ఎన్నికలు జరగబోవన నేను చెప్పజాలను.

కొన్ని వాణిజ్య సంస్థలు అధిక ద్రవ్యాన్ని సత్తులను ప్రదర్శిస్తున్నాయని ఆయన అంగీకరించారు.

శ్రీ కామరాజ్ పాత్ర

శ్రీ కామరాజ్ ఈ పర్యాయం "తటస్థంగా" వున్నారా అని ప్రశ్నించగా "కడచిన సారికి ఈ పర్యాయానికి అనేక విషయాలు మారినవి" అని శ్రీ మురార్జి దేశాయి అన్నారు.

కాంగ్రెసు పార్టీలో మెజారిటీపై విశ్వాసం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో మెజారిటీ లభించగలదనే ఆశాభావాన్ని శ్రీమురార్జి దేశాయ్ వ్యక్తపరచారు.

ఏదో రహస్యకోసం నేను పోటీచేస్తున్నానని మీరు అనుకుంటున్నారా" అని ఆయన ప్రశ్నించారు.

పోటీలన పార్టీ బలహీనపడుతుందని తాను భావించడ లేదని ఆయన అన్నారు

రంగంలో మూడవవారు కూడా వున్నవిషయం తనకు తెలియదని ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్‌తో మీరు సమావేశ మవుతారా అని ప్రశ్నించగా, సమావేశాలపై అంత లేదని ఈరోజు సాయంత్రం తాను ఆయనను కలుసుకొనగలనని శ్రీ దేశాయి అన్నారు.

ప్రశ్న: కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఏదైన తీర్మానం ఆమోదించిన ఎడంలో ఏమి చేస్తారు?

జవాబు: అట్టి తీర్మానం కాంగ్రెసువాదులందరికి కరోధార్యం.

ప్రధాని పదవి ఎన్నికలో కొన్ని వాణిజ్య సంస్థ ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయని ఆయన అంగీకరించారు.

"వాణిజ్యవేత్తల దళం సంపదను అర్జించడం. రాజకీయ పార్టీలపై తమ ప్రభావం కలుగజేయడానికి ప్రయత్నించడం కాదు" అని ఆయన అన్నారు.

శ్రీ జి. ఎం. సాదిక్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 10— పార్టీ నాయకత్వానికి పోటీ చేయాలనే శ్రీ మురార్జి దేశాయి నిర్ణయం ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలనే సూత్రానికి దోహదకరం కాదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ అన్నారు.

శ్రీ మురార్జీదేశాయి పోటీ చేయడానికి నిర్ణయించుకొన్నారని తెలియజేయగా శ్రీ సాదిక్ ద్వైధంగా వ్యాఖ్యానించారు.

పార్టీ నాయకత్వానికి పోటీచేసే హక్కు శ్రీ మురార్జీదేశాయికి వున్నదని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కర్నల్ జైదీ వ్యాఖ్యానించారు.

"సమర్థులైన వారు ప్రధానిగా వుండాలి" అని ఆయన అన్నారు.

శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయిస్తూ ఈ విషయంలో ఏదైనా ఎందుకు చెప్పాలి అని అన్నారు.

ఎట్టి వ్యాఖ్యానం చేయడానికి శ్రీ గుప్తా నిరాకరించారు.

కాంగ్రెసు పార్టీ అంతరంగిక విషయమని శ్రీ అంతర్ బిహారీ వాజ్‌పాయ్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు పార్టీ పాలాలను నేర్చుకొనలేదని ఆయన అన్నారు.

సమావేశ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 10 — కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మురార్జీదేశాయ్‌సంయుక్త సమావేశం నేటి ఉదయం ఏడిగంటల తరువాత కొద్ది సేపటికి ప్రారంభమయినది.

ఈ సమావేశం శ్రీ కామరాజ్ నివాసభవనంలో జరిగినది

సంయుక్త సమావేశానికి ముందు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ మురార్జీదేశాయ్‌ని ఆయన నివాస భవనంలో కలుసుకొని ఇరవదినిమిషాలసేపు సంప్రతింపులు జరిపారు.

నేటి ఉదయం మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరలింగప్ప శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

కామరాజ్, ఇందిర, మురార్జీదేశాయ్ సంయుక్త సమావేశం 45 నిమిషాలసేపు జరిగినది.

సంయుక్త సమావేశం నుంచి మురార్జీ దేశాయ్ ముందుగా వచ్చారు.

పార్టీ నాయకత్వం విషయంలో ఏదైనా ఒప్పందం కుదిరిందా అని ప్రశ్నించగా "నేను 12 గంటలకు ప్రకటన చేయగలను" అని ఆయన అన్నారు.

సంప్రతింపుల సరళి మీకు సంతృప్తి కలిగించినదా అని ప్రశ్నించగా "ఎట్టి పరిస్థితులలోనైనా నేను సంతోషంగా వుంటాను" అని ఆయన అన్నారు.

మరొక సమావేశం జరిగే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా "నాకు తెలియదోదని" శ్రీ మురార్జీ అన్నారు.

శ్రీ మురార్జి తరువాత శ్రీమతి ఇందిరా గాంధి వచ్చారు.

సమావేశం గురించి ప్రశ్నించగా "శ్రీ కామరాజ్‌ను అడగండి" అని ఆమె జవాబిచ్చారు.

సమావేశానికి ముందుగా శ్రీ మురార్జి దేశాయ్ వచ్చారు. పదిగంటల ఏడి నిముషాలకు ప్రధాని కూడా వచ్చారు.

శ్రీ దేశాయ్ సమావేశం నుంచి వెళ్ళేటప్పుడు విలేకరులతో మాట్లాడుతూ "నేను 12 గంటలకు ప్రకటన చేయగలను" అని

రాష్ట్రం అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు

ప్రతిపక్షంగా తమ పార్టీ చేయగలదని బందరు సభలో శ్రీ గౌతు లచ్చన్న వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, మార్చి 10—

కేవలం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులలోని తప్పులను దుయబట్టడం మాత్రమేకాక, ప్రతిపక్షంగా బాధ్యతలను గుర్తించి రాష్ట్రం అభివృద్ధికి నిర్మాణాత్మకమైన సూచనలను తమపార్టీ చేయగలదని ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న నిన్న సాయంత్రం ఇక్కడ వివరించారు

బళ్ళారి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మైసూరు శాసనసభకు ఎన్నికైన శ్రీ వడ్డి నాగప్ప

రాష్ట్రంలో స్వతంత్రపార్టీ బాధ్యతలు ఇప్పుడు పెరిగాయని. అభివృద్ధికార్యక్రమాలకు తోడ్పడడమే స్వతంత్రపార్టీ లక్ష్యమని, ప్రజలు స్వతంత్రపార్టీ అభ్యర్థులతో సహకరించవలెనని ఆయన కోరారు.

ప్రతిపక్ష పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం తమ సహకారాన్ని అందించి, వారి సహాయాన్ని పంచరించుకొనవలెనని శ్రీ లచ్చన్న విజ్ఞప్తిచేశారు.

పార్లమెంటు సభ్యునిగా, శాసనసభ్యునిగా ఎన్నికయిన సందర్భంగా శ్రీ గౌతు లచ్చన్నను స్థానిక మునిసిపల్ పార్కులో సన్మానించారు. సభకు పట్టణ స్వతంత్రపార్టీ ప్రెసిడెంట్ డాక్టరు పోతరాజు కోటినాథరావు అధ్యక్షత వహించారు. సన్మాన సంఘం కార్యదర్శి డాక్టరు నూకాల ప్రకాశరావు నాయకులకు స్వాగతం చెప్పి శ్రీ లచ్చన్నకు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ లచ్చన్నకు పెక్కు సంస్థలు, సంఘాల తరపున శ్రీయుతులు నిమ్మగడ్డ గురుమూర్తి, బూరగడ్డ వాయునందనరావు, ఆర్. పుష్పనాథన్, దారా శేషావతారం, వెంకట్రామయ్య, వీరంకి సోమయాజులు వెంకటేశ్వరరావు, సీతారామయ్య, భట్టు కుమారస్వామి, కాగిత సుబ్బారావు, ఎలిశెట్టి నాగభూషణం, పడమల కోటేశ్వరరావు సన్మాన పత్రాలను సమర్పించి, సన్మానించారు.

శ్రీ గౌతు లచ్చన్న ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణను ప్రశంసిస్తూ శ్రీయుతులు సూరపనేని వెంకటేశ్వరరావు, భీమరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆర్. కె. మాధవ్, ప్రసంగించారు శ్రీ సుందర భీమయ్య శ్రీ లచ్చన్నకు నూతన వస్త్రాలను బహూకరించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ లచ్చన్న కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెసు పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయినదని కాంగ్రెసువారే కాంగ్రెసు విధానాలను దూషించే కాలం వచ్చినదని, కాంగ్రెసు గెలుపొందిన రాష్ట్రాలలో కూడా 30 శాతం పేదలున్నా లక్షాధికులకు కాంగ్రెసు సీట్లు ఇవ్వడం వల్ల మాత్రమే కాంగ్రెసు అధికారాన్ని పొందిచగలిగినదని. విభేదాలవల్ల ఒకరి నొకరు వెనుక పోట్లు పొడుచుకున్నారని పేర్కొంటారు.

మద్రాసు, మైసూరు, మధ్యప్రదేశ్ మొదలయిన రాష్ట్రాలలో భూమిశిస్తు రద్దు చేస్తున్నట్టు నాయకులు ప్రకటించారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అదనపు బరువులు మోయవలసిన పరిస్థితి ఏర్పడినదని ఆయన చెబుతూ, 1962 నుంచి వసూలు చేసిన అదనపు భూమిశిస్తులు రైతులకు వాపసు ఇవ్వవలెనని కోరారు.

రెవిన్యూ అధికారులు భూమిశిస్తులు కోరితే కోర్టు దిక్కారనేరం కందువారు శిక్షిస్తులు కాగలరని కూడా ఆయన హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం పటిష్టతకు ప్రతిపక్షం శక్తిమంతంగా వుండవలెనని శ్రీ లచ్చన్న అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర స్వతంత్ర లెజిస్లేచర్ పార్టీ సమావేశం

విజయవాడ, మార్చి 10 — రాష్ట్ర స్వతంత్ర లెజిస్లేచర్ పార్టీ సమావేశం వచ్చే 18 న తేదీన హైదరాబాద్‌లో జరుగుతుందని నేదిక్కడ ప్రకటించారు.

ఎం.ఎల్.ఎలు ఎం.ఎల్.సీలు స్వతంత్ర పార్టీ సమర్పించిన ఇండిపెండెంట్లు ఈ సమావేశానికి హాజరుకావాలని స్వతంత్రపార్టీ విజ్ఞప్తి చేసింది

విజయవాడలో యువజన సేవాసమాజం స్థాపన

విజయవాడ, మార్చి 10 — ఇక్కడి సత్యనారాయణపురంలోని యువజనులు శ్రీ కె. దక్షిణామూర్తి అధ్యక్షతన మొన్న సమావేశమై సత్యనారాయణపురం, ముత్యాలంపాడులలో సేవాకార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సేవా సమాజ్ అనే పేరుతో వ్యవహరించడానికి నిర్ణయించారు.

ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ సాకి కృష్ణరాజు. ఉపాధ్యక్షులు: శ్రీ టి. అప్పారావు. శ్రీ ఎ. గౌరీ శంకర్. ప్రధాన కార్యదర్శి: శ్రీ ముళ్ళపూడి సత్యనారాయణ. కార్యదర్శులు: శ్రీ ఎస్. శిట్టర్. శ్రీ అల్లూరి వెంకట రామరాజు. మరి 13 మంది సభ్యులు.

పెద్దింట్లమ్మ ఉత్సవాలు

భీమవరం, మార్చి 10— శ్రీ కనకదుర్గ, పెద్దింట్లమ్మ, పోలేరమ్మవార్ల నవరాత్రి ఉత్సవాలు 16 వ తేదీవరకు జరుగుతాయి.



నాగర్ కర్నూలు లోకసభ సీటుకు ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జె. వి. ముత్యాలరావు

సంగీత విశారద పరీక్షా ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10— ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి జనవరిలో నిర్వహించిన సంగీత విశారద ప్రథమ డిప్లోమా పరీక్షలో ఈ క్రింది రోల్ నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు

కరాటక సంగీతం (గాత్రం): మొదటి తరగతి: రోల్ నెంబర్లు: 2 మరియు 5. సెకండ్ క్లాస్: 4, 6 మరియు 7, పాస్ క్లాస్ 1, 3, 8 మరియు 11. కరాటక వాయిద్య సంగీతం (వయోలిన్): ఒక్క అభ్యర్థి ఉత్తీర్ణుడు కాలేదు.

వీణ: ఫస్టుక్లాస్: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు. సెకండ్ క్లాసు: 15, 1.8 పాస్ క్లాసు: 13, 14 మరియు 15.

మృదంగం: ఫస్టుక్లాసు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు. సెకండ్ క్లాసు: 20 మ్మా మే. పాసుక్లాసు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

హిందూస్తానీ సంగీతం (గాత్రం): ఫస్టు క్లాసు: 21 మ్మాత్రమే. సెకండ్ క్లాసు: 22 23. 24. హిందూస్తానీ వాయిద్య సంగీతం (సితార్): ఫస్టుక్లాసు: 23 మ్మాత్రమే. సెకండ్ క్లాసు: 27 మ్మాత్రమే. పాసు క్లాసు: 26 మ్మాత్రమే.

కథక్ నృత్యం: కథక్ నృత్యం పరీక్ష ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

భరతనాట్యం: ఫస్టుక్లాసు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు

సెకండ్ క్లాసు: 39 మరియు 41.

పల్లెలు : బస్తీలు

తరిగొప్పుల: గన్నవరం సమితి వేరవాడు అప్పర్ ప్రైమరీ పాఠశాలకు నూతనగా మంజూరు చేసిన బి.ఇడి. పోస్టులో శ్రీ ఎస్. సత్యనారాయణ సింగ్ ప్రధానోపాధ్యాయునిగా నియమితులయిన సందర్భంగా సర్పంచ్ శ్రీ బొట్ల రామారావు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఇంతవరకు ప్రధానోపాధ్యాయునిగా పని చేసిన శ్రీ ఎస్. బి. వి. ప్రసాదరావు స్వాగతం పలికారు. తేనీటి విందు జరిగినది.

నిడదవోలు: మొన్న ఉదయం నిడదవోలు సమితి ప్రాథమికోపాధ్యాయుల సర్వసభ్య సమావేశం శ్రీ టి. సీతారామయ్య అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి శ్రీ వి. అప్పయ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఉయ్యూరు: పట్టణ కృష్ణా జిల్లా డి. ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ అప్పయ్య అధ్యక్షతన జరిగినది. సంఘం కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి మాట్లాడుతూ ఉయ్యూరు సబ్-డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ మహబూబ్ సహకారాన్ని కొనియాడారు శ్రీ మహబూబ్ ఉద్యోగుల సమస్యలు యూనియన్ దృష్టికి వెళ్ళవలసిన అవసరం లేకుండా వుండేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో ఎ బ్రాంచి కృష్ణా జిల్లా డి. ఉద్యోగుల సభ ఇక్కడ ఏర్పాటుచేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించారు

పామర్రు: స్థానిక భారతి సమితి కార్యాలయంలో శ్రీ కోగంటి అన్నపూర్ణమ్మ స్మారక సభ జరిగినది. శ్రీ గుళ్ళపల్లి రామబ్రహ్మం సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు లక్క మల్లికార్జునుడు, టి. వీరాంజనేయులు అన్నపూర్ణమ్మ మరణానికి సానుభూతి తెలియజేశారు.

సత్తెనపల్లి: సత్తెనపల్లి గర్ల్స్ హైస్కూలులో కుటుంబనియంత్రణ శిక్షణా శిబిరాన్ని జిల్లా కుటుంబనియంత్రణ గౌరవ ప్రచారకులు శ్రీమతి మల్లాది వెంకట సుబ్బమ్మ అధ్యక్షతన నిర్వహించారు. స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ ఎం.వి. గోపాలరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎం. ఆదినారాయణ. పి. వెంకటరావు. టి. రాధాకృష్ణమూర్తి, కె. జనార్దనరావు, ఎస్. సుబ్బారావు, ఆయుర్వేదుల శీతారామశాస్త్రి డాక్టరు ఆర్. జి. రెడ్డి. డాక్టరు పి. హెచ్ బి. జి. తిలక్, మల్లాది రామమూర్తి, డి. ఆర్. కోటయ్య ప్రభృతులు కుటుంబనియంత్రణావశ్యకతను వివరించారు

పొన్నూరు: "వాణిజ్య" వార పత్రికకు శ్రీ కె. పిచ్చయ్య ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ కొత్తమాసు కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ గార్లపాటి కోటేశ్వరరావు, శ్రీ తాళ్ళూరి కోటేశ్వరరావు. శ్రీ తిరువీధుల వెంకటకృష్ణారావు ప్రసంగించారు వాణిజ్య పత్రిక సంపాదకులు శ్రీ అలపాటి సాంబశివరావు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

విద్యాప్రమాణాల పరిరక్షణకు కృషి

ఒంగోలు, నరసరావుపేట, బొబ్బిలి కళాశాలల వార్షికోత్సవాలలో వక్తల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, మార్చి 10— స్థానిక పి. ఎస్. ఆర్. శర్మ కళాశాల విద్యార్థి సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన నాలుగు, అయిదవ తేదీలలో సాంస్కృతికోత్సవం, కళాశాల వార్షికోత్సవం వైభవంగా జరిగాయి.

సాంస్కృతికోత్సవం సభలో ప్రఖ్యాత కవి శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రికి సన్మానం జరిగినది. విద్యార్థి సాంస్కృతిక సమితి తరపున కళాశాల అధ్యక్షులు శ్రీ కె. పి. పున్నయ్య శ్రీ ఇంద్రగంటికి సూచన వస్త్రాలు సమర్పించి సత్కరించారు. కాళహస్తీలోని ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వెంకటరామయ్య సభకు అధ్యక్షత వహించారు. సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీహనుమచ్ఛాస్త్రి సభ్యత్వ హిత్యంలో నా పాత్ర" అనే విషయం గురించి ప్రసంగించారు.

కళాశాల లలిత కళా సమితివారు తెలుగు, హిందీ నాటికలు, ఏకపాత్రాభినయాలను ప్రదర్శించారు.

కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ప్రఖ్యాత సినీనటులు, పార్లమెంటుకు ఒంగోలు నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ కొలగాని జగయ్యను ఆహ్వానించారు విద్యార్థులు తరపున శ్రీ. ఎస్. ఆర్. ప్రభాకరరెడ్డి, కళాశాల మేనేజింగ్ కమిటి తరపున శ్రీ కె. పున్నయ్య స్వాగతం చెప్పారు. కళాశాల విద్యార్థులు శ్రీ జగయ్య కళాసేవలను ఉగ్గడిస్తూ సన్మానపత్రం సమర్పించారు.

సన్మానికి సమాధానమిస్తూ శ్రీ జగయ్య నేటి విద్యావిధానం, తగ్గిపోతున్న ప్రమాణాలను గురించి ప్రస్తావిస్తూ కేవలం విద్యలోనేకాక అన్నిరంగాలలోను ప్రమాణాలు క్షీణిస్తున్నాయని. ఇందుకు కారణాలను జాలీయత్నాలు పరిశీలించి తగు దర్శలను తీసుకొనవలెనని అన్నారు.

విద్యార్థులు రాజకీయాలను గురించి తెలుసుకోవాలని, భావి పౌరులుగా తమ బాధ్యతలు నిర్వహించడానికి రాజకీయ పరిజ్ఞానం అవసరమని, అయితే, రాజకీయ పార్టీల కార్యకర్తలవలె విద్యార్థులు రాజకీయ రంగంలో ప్రవేశించకుండా జాగ్రత్త పడవలెనని శ్రీ జగయ్య అభిప్రాయపడ్డారు.

కళాశాల వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు శ్రీ పి. వెంకట రామయ్య బహుమతులు పంచారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ వి. సింగయ్య వందన సమర్పణం కావించారు.

కళాశాల విద్యార్థి సాంస్కృతిక సమితి అధ్యాక్షుడు సమితి ఉపాధ్యక్షులు శ్రీ కె. కృష్ణకాంతి, సహాయ ఉపాధ్యక్షులు శ్రీ వి. చిరంజీవి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించారు.

నరసరావుపేట

నరసరావుపేట, మార్చి 10— స్థానిక శ్రీ సుబ్బారాయనారాయణ కాలేజి వార్షికోత్సవం ఒకటవ రోజున గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటస్వామి అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా విద్యార్థులు లలిత సంగీత పోటీలు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు గెలుపొందిన వారికి కళాశాల కమిటి కార్యదర్శి శ్రీ నాగవరపు రామారావు బహుమతులు పంచారు విద్యా సంఘ నివేదికను సంఘం కార్యదర్శి చదివారు. ప్రిన్సిపాల్ శ్రీ ఇరింద్ర రంగనాయకులు కళాశాల నివేదికను చదివారు.

బొబ్బిలి

బొబ్బిలి, మార్చి 10— ఇక్కడి రాజా ఆర్. ఎస్. ఆర్. కె. రంగారావు కళాశాల పంచమ వార్షికోత్సవం నాలుగవ రోజున శ్రీకాకుళం జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ నోరి రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినది విద్యార్థులు కష్టించి పడ్డాన సమర్పణ చేసి అఖిల భారత పోటీ పరీక్షలలో విరివిగా పాల్గొనవలెనని ఆయన ఉద్బోధించారు.

కళాశాల కింగ్‌జార్జి హాస్పిటల్ న్యూరోసర్జన్ డాక్టరు సుంకరి బాలసరస్వేశ్వరరావు తమ వార్షికోపన్యాసంలో గతించినకాలం తిరిగి రాదని, విద్యార్థులు తమ ఉజ్జ్వల భవిష్యత్తుకై సుస్థిర పునాదులను నేడే నిర్మించుకొనవలెనని ఉద్బోధించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. సుబ్బిరెడ్డి వార్షికోత్సవం వివేదికను సమర్పిస్తూ దేశ పురోభివృద్ధి దృష్ట్యా విద్యార్థి సమాజాలు దిగజారకుండేట్లు చూడవలసిన అవసరం ఎంతైనా కలదని పేర్కొనియారు.

విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ టి. మాధవరావు సంఘం కార్యకలాపాలను సమీక్షించారు. కాలేజి కమిటి ఉపాధ్యక్షులు శ్రీ చెరికాని అచ్యుతరావు బహుమతిప్రదానం కావించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. సి. హెచ్. అప్పలస్వామి వందన సమర్పణంతో సభ ముగిసినది.

అంతకు ముందు క్రీడోత్సవాలు జరిగాయి. పోటీలలకు శ్రీ అచ్యుతరావు బహుమతి ప్రదానం కావించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు పోటీలకు అధ్యక్షత వహించారు.

కళాశాల సభ్యులు, ద్వితీయ ఛాంపియన్ షిప్పులను వరుసగా చిరంజీవులు బి. త్రినాథ్, జి. తిరుపతిరావులు గెలుచుకున్నారు.



కర్నూలుజిల్లా అళ్ళగడ్డ నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ జి. తిమ్మారెడ్డి

ఉండి, వెంకయ్య కాల్వలకు నీరు

శాసన సభ్యుని విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అకివీడు, మార్చి 10— ఉండి శాసన సభ్యులు శ్రీ కనుమిల్లి కనుమేశ్వరరావు, రైతు నాయకులు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు హైదరాబాద్‌లో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డిని కలుసుకొని, దాల్వా సాగుభూములకు నీరుచాలక రైతులు పెక్కు ఇబ్బందులు పడుతున్నారని. ఉండి కాలువ, వెంకయ్య కాలువద్వారా నీటిని సరఫరా చేయవలెనని వినతిపత్రం సమర్పించారు.

శ్రీ మల్లారెడ్డి నీటిని సరఫరా చేయడంలో తగురీతిని ప్రయత్నం చేయగలమని హామీ ఇచ్చారు.

గ్రామాలలో చాకిరేవు చెరువుల ఆవశ్యకత

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు చెయిర్మన్‌కు విజ్ఞాపన

రాజమండ్రి, మార్చి 10— అన్నిగ్రామాలలోను చాకిరేవు చెరువులను ప్రత్యేకించవలెనని, చెరువుల వర్షపు భాండాగారాన్ని పుంచవలెనని. షెడ్డులను నిర్మించవలెనని అధ్యక్షుడు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు చైయిర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణ రావుకు రంపచోడవరం తాలూకా రజక జన సేవా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. వి. లింగమూర్తి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

తమ విజ్ఞాపన పత్రంలో శ్రీ లింగమూర్తి గ్రామాలలో రజక వృత్తే జీవనాధారంగా గల పేదల రజకులు చెరువులు, తదితర సౌకర్యాలు లేక పెక్కు ఇబ్బందులకు లోను కావలసివస్తున్నదని వివరించారు.

విజ్ఞప్తి పత్రులను జిల్లాకలెక్టరుకు, ఇతర ప్రముఖులకు కూడా ఆయన పంపారు.

విజయవాడ డివిజన్ రైల్వే కార్మికసంఘ సమావేశం

విజయవాడ, మార్చి 10—దక్షిణ మధ్య రైల్వేకార్మికసంఘ విజయవాడ డివిజనల్ బ్రాంచి సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ ఎ. సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరానికి ఈ కింది వారిని కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎస్. వి. పద్మనాభన్ నాయర్. ఉపాధ్యక్షులు: శ్రీ కె. పాలయ్య, శ్రీ జి. రామమూర్తి, కార్యదర్శి: శ్రీ డి. సుబ్బారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ ఎం. ఎ. సురేష్, శ్రీ పి. నారాయణరావు, కోశాధికారి: శ్రీ ఇ. వి. హెచ్. కృష్ణమూర్తి.

రీప్ రిజర్వేషన్‌ను ప్రత్యేకగా ఉంచవలెనని, తద్వారా కార్యదక్షత వృద్ధిపొందదానికి ఉద్యోగులు తమ కనీస సౌకర్యాలను అనుభవించడానికి అవకాశం కలిగించమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కోపరేటివ్ ఇన్‌సూరెన్స్ జనరల్ సొసైటీసిబ్బంది సమావేశం

హైదరాబాద్, మార్చి 10— కోపరేటివ్ జనరల్ ఇన్‌సూరెన్స్ సొసైటీ సిబ్బంది చారు. అధికారులు నిన్న ఇక్కడ సమావేశమై సొసైటీ మానేజింగ్ డైరెక్టరు శ్రీ మాధవ్‌రావ్ అన్వారి మృతికి తమ తీవ్ర సానుభూతిని తెలియజేస్తూ సంతాప తీర్మానం చేశారు.

గత నెలలో సింహాచల దేవస్థానం రాబడి

విజయనగరం, మార్చి 10 — సింహాచల శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం రాబడి గతనెలలో ఈ కింది విధంగా వున్నది: దేవస్థానం రాబడి: రు 60 070-82, రహదారి పనులు: రు 23.361 01, సర్వీస్ స్టేషనువల్ల రు 10,593-41. మొత్తం: 94,593-41.

విశాఖలో ఫుడ్‌కార్పొరేషన్ సిబ్బంది కోర్కెలదినం

విశాఖపట్నం, మార్చి 10 —ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన కేంద్ర ఫుడ్‌కార్పొరేషన్ "దినం డ్స్-డే" మొన్న సాయంత్రం ఇక్కడ జరిగినది, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. రాధాకృష్ణ తమ కనీసపు కోర్కెలను వివరించారు. ఫుడ్ కార్పొరేషన్ పద్ధానికి సర్వీసు హక్కులు ఇస్తూ ఎమెండ్ చేయవలెనని, ఫుడ్ కార్పొరేషన్‌కు డైరెక్టరి కూడ్ మెంటును అవుచేయవలెనని ఆయన కోరారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, ఫుడ్‌కార్పొరేషన్ సిబ్బంది కోర్కెలు న్యాయసమ్మతమైనవని, దీనికి విరుద్ధం కావని అన్నారు.

విపణి వీధి

విజయవాడ, మార్చి 10—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాం	358-00
" 10 గ్రాములు	0-6

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	410-00
పాతవి	430 00
పాలకొల్లులో కొత్తవి	370-00
పాతవి	390-00
అమలాపురంలో కొత్తవి	350-00
పాతవి	390-00

ధాన్యం

అక్కుపట్టు	31-3
నెంబర్లు	37-13

బియ్యం

అక్కుపట్టు	65-82
నెంబర్లు	73 02

అపరాలు

కందులు	92-00
మినుములు	138-00
పెసలు	118-00
శనగలు	14-00
వేరుశనగకాయ	147.28
వేరుశనగపప్పు	215 00
వేరుశనగనూనె	440-60

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, మార్చి 0—

వెరుశనగ నూనె	433-00
వేరుశనగ పిండి	40-00
వేరుశనగపప్పు	168-00
ఆముదం నూనె	330-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 10—

శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్: నెం. 43939)

[ధరలు 100 కె. జి. లకు]

పసుపు	143-00 151-00
కందులు	106-00 108-00
ఎర్ర కందులు	93.00 98-00
పెసలు	120-00 125-00
మినుములు	140-00 150-00
శనగలు	133-00 142-00
నల్ల ఉలవలు	60-00 62-00
బెల్లం	100-00 115-00
రైదులు	64-00 65-00
మిర్చి	325-00 365-00
చింతపండు కొత్తది	190-00 260-00
ఉల్లిగడ్డలు	30-00 37-00
కుసుమలు	100-00 108-00
నువ్వులు [తెల్లవి]	220-00 250-00
వత్తిగింజలు	80-00 88-00
పెద్ద కందిపప్పు	134-00 135-00
చిన్న కందిపప్పు	118-00 120 00
సిరిశనగపప్పు	114-00 115 00
ధనియాలు	190-00 2 0-00
ఇలాచికాయలు	125-00 130-00
ఇలాచిపలుకు [పెద్దవి]	250 00 255-00
ఇలాచిపలుకు [చిన్నవి]	174 00 182 00
ఆముదాలు	145-00 148-00
మినపప్పు	190-00 —
పెసరపప్పు	163-00 165-00
మంచిమానె	44-50 —
గోధుమలు	140-0 155-00
ఎర్రగోధుమలు	115-00 120-00

రాజమండ్రిలో శ్రీ చిన్మయ బ్రహ్మకవికి సన్మానం

రాజమండ్రి, మార్చి 9 — మొన్న స్థానిక శ్రీకృష్ణదేవసమితిలో భాగవత సన్యాసం సందర్భంగా శ్రీ చేబోలు చిన్మయ బ్రహ్మకవికి కర్తృత్వం సిద్ధేశ్వరీ నీలకంఠేశ్వరి శ్రీ త్రిపురేశ్వర రామానంద భారతీ స్వామి అధ్యక్షతన సన్మానం జరిగినది, సన్యాస సంఘం కార్యదర్శి శ్రీ అంబరీషరాత్రి స్వాగతం పలికారు. శేఠ్ సంఘట్టుకూరభంగ్ సభను ప్రారంభించారు. శ్రీ కర్తృ రాంబాబు సువర్ణ హస్తమంటా కంకణాన్ని బహూకరించారు. శ్రీ చిన్మయ బ్రహ్మకవి తమను జరిగిన సన్మానానికి కృతజ్ఞులయి చెప్పారు.

శ్రీయుతులు పొన్నాడ వేంకటాద్రి, పరవణం శ్రీరాములు, పి. వి. భద్రరావు కవిని సత్కరించారు. పురప్రముఖులు, స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘంవారు కంసి సువర్ణ హస్తమంటా కంకణాన్ని బహూకరించారు. శ్రీయుతులు మధునాచంద్రం సత్యనారాయణ శాస్త్రి ఇరగవరపు తమ్మయ్య, ఎస్. టి. పి. కోనిన్నాబాయులు, బుగ్గ పాపయ్యశాస్త్రి మొదలైనవారు కవిని ప్రశంసించారు. శ్రీ కవి శరభలింగదాసు వందనసమర్పణం చేశారు.

ఏ. పి. తపాల శాఖ

గుంటూరు, నెల్లూరు జిల్లాలను రెండు మండలాలుగా విభజించబడిన గుంటూరు ఇంజనీరింగు డివిజన్‌లో 1967-68 వ సంవత్సరానికి చిన్నమరమ్మతులు మరియు వార్షిక మరమ్మతులు రు5000/-&లదిగువన మరియు రు 20,000/- లదిగువన, అదిగువగల మేజరు వర్కులను చేయడానికై సేవిస్ పి. డబ్ల్యు. డి. హైదరాబాద్ సి. పి. డబ్ల్యు. డి. మిలిటరీ ఇంజనీరింగు సర్వీస్ & రైల్వేస్‌చే అప్రూవ్ చేయబడిన కంట్రాక్టరు వద్దనుంచి 13-3-67 వ తేదీ సాయంత్రం అయిదున్నర గంటలవరకు ఇండియా అర్హులకు బదులుగా గుంటూరు పోస్టల్ డివిజనల్ ఇంజనీర్‌చే సీల్ చెయబడు కోరబడుతున్నవి 14-3-67 వ తేదీన చెందరను తెరుస్తారు. ఫారం ఒకటికి రు 2 లు చెల్లించి చెందరు ఫారాలను మరియు పనిరాలుగల స్పెసిఫికేషన్‌లను గుంటూరు పోస్టల్ డివిజనల్ ఇంజనీర్ నుంచి పొందవచ్చు ను.

DA—6 (648)166,

ఆకాశవాణి

ఆదివారం మార్చి 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, 6-10 భక్తిరంజని, 6-45 సూక్తిముక్తావళి, 6-50 బజారు ధరలు, 6-55 పిరాసంగీతం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 8-30 బొమ్మరిల్లు, మ॥ 12-30 రామవరపు సుబ్బారావు: వీణ, 1-00 రంగవల్లి, 1-50 తెలుగులో వార్తలు, 3-00 బెబ్బులి: నాటిక, నాటిక, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 తులాభారం, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వాద్య బృందం, 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6-30 సంటసీమలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 7-30 సరస వినోదిని, 7-45 మన సంస్కృతి ప్రవచనం-ప్రసంగం, 7-50 చిత్ర తరంగిణి-ఫిల్మ్ సంగీతం, 8-30 రామవరపు సుబ్బారావు, వీణ, 9-20 విరామ సంగీతం, 9-45 సంగీత కచేరీ, 10-35 జన గణ మన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, 6-10 భక్తిరంజని, 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 తెలుగులోవార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 సుగుణ సంగీత్, 8-30 సంగీతామృతం, మ॥ 12-30 బచ్చోంకేలియే, 1-00 రంగవల్లి, 1-40 చిత్రపటీసే, 1-50 తెలుగులో వార్తలు, 2-00 లలిత సంగీత్, 2-20 బాల వినోదం, 3-00 నాటిక, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 7-30 సమస్యాపూరణం, 7-45 వృత్తి విద్యలు: నాడు-నేడు, 7-55 విరామ సంగీతం, 8-10 విరామ సంగీతం, 8-15 ఈ మధ్యనపు పాట, 8-20

ఉత్తర వియత్నాంపై విమానదాడుల నిలుపుదలకు జాన్సన్ నిరాకరణ

ముందుగా తమ సాయుధ బలాలపై ముట్టడులు నిలిచి పోవాలని అమెరికా ప్రెసిడెంట్ పునరుద్ఘాటన

శాంతిని స్థాపించడానికి తాను తా వత్రయపడుతున్నట్టు వెల్లడి

వాషింగ్టన్, మార్చి 10 —

తన వియత్నాం విధానాలు తీవ్ర విమర్శకు లోనౌతున్న సమయంలో ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న పత్రికాగోష్ఠి జరుపుతూ, శాంతిని సాధించడానికి తాను మిక్కిలి ఆతృత వహిస్తున్నానని, ఎంత త్వరలో శాంతి పునరుద్ధరణ జరిగితే అంత ఉత్తమమని తాను భావిస్తున్నానని ఉద్ఘాటించారు.

ప్రపంచ వ్యాప్తంగా గల దౌత్య ప్రతినిధులనుంచి, దేశంలోని తన ప్రధాన సైనిక, దౌత్య విషయాలనుంచి అందిన సమాచారం, సంప్రదింపులే తన విధానాలకు ప్రాతిపదికలుగా వున్నవని శ్రీ జాన్సన్ వివరించారు.

తనకు, సెనెటర్ రాబర్ట్ కెనెడీ, ఇతర విమర్శకులకు మధ్య ఏర్పడిన విభేదాలను తొలగించడమనే ఉద్దేశం కలదా అని ప్రశ్నించగా ప్రెసిడెంట్ జాన్సన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

త్రిసూత్రశాంతి పథకానికి భంగం ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిలుపుదల చేయాలనెనెటర్ కెనెడీ విజ్ఞప్తి చేశారు.

కెనెడీ కుటుంబసన్నిహితుడైన శ్రీ ఆర్థర్ స్లెసింగర్ మొన్న మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాధికారులు వియత్నాం పరిష్కారాన్ని కాంక్షించడం లేదని అరోపించారు.

తన విమర్శకుల పేర్లను ప్రస్తావించతంతూ శ్రీ జాన్సన్ మాట్లాడుతూ, తనపై వచ్చిన విమర్శల మంచి చెడ్డల గురించి తాను ఎరిగి వివంటోనని అన్నారు.

తన సైనిక కార్యకలాపాలను తగ్గించుకొనగలనని హానోయ్ హోచిమిన్‌ను పక్షంలో విమానదాడులను నిలుపుదల చేయడానికి తాను అంగీకరించబోనని ప్రెసిడెంట్ జాన్సన్ స్పష్టీకరించారు.

తనకు అందిన సమాచారాన్ని బట్టి వ్యక్తులతోను, రాజకీయాలతోను నిమిత్తం లేకుండా దేశానికి ఏది శ్రేయస్కరమైనదని భావిస్తే దాని ప్రకారం వ్యవహరిస్తున్నానని జాన్సన్ ఎత్తడం చేశారు.

శాంతి కృషి గురించి ప్రస్తావిస్తూ జెనీవా సంప్రతింపులను వినియోగించడానికి తాను సుముఖుడనేనని బహుజాతి సమితి అధ్యక్షుడు ఉథాంట్ అధ్యక్షతన జరిగే సభలో కాని అఖిల ఆసియా సభలో కాని పాల్గొనడానికి తాను సంసిద్ధుడనని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీ స్లెసింగర్ వ్యాఖ్య గురించి ప్రశ్నించగా, సంప్రదింపులకు తాము సర్వదా సిద్ధంగా వున్నామని జాన్సన్ పేర్కొన్నారు.

బేషరతుగా చర్చించడమనే, షరతుల విషయంపై సంప్రతింపులు జరపడానికితాము సంసిద్ధులమై వున్నట్లు అయన తెలిపారు.

కాని, ఎదుటిపక్షం అమెరికా సేనలను కదిస్తున్నప్పుడు యుద్ధాన్ని ఆపడానికి అమెరికా అంగీకరించడం దని ఆయన అన్నారు.

శ్రీ జాన్సన్ మరొక ప్రశ్నకు బదులు చెబుతూ, ఇలా అన్నారు:

"దక్షిణ వియత్నాంపై యుద్ధాన్ని ఆపివేయగలమని ఉత్తర వియత్నాంవారు అంటే వారిపై మాటుదాడిని నిలిపివేయగలమని మేము కోరుతాము."

ఉత్తర వియత్నాం వారికి సైనిక సహాయం చేస్తున్నప్పటికి సరంతోషకరమైన శాంతిని రష్యన్లు కాంక్షిస్తున్నట్లు ప్రెసిడెంట్ జాన్సన్ అభిప్రాయపడ్డారు.

త్వరలో సైనికాధికారితో జాన్సన్ చర్చలు

తాను ఈ నెల ఖరున ఎసిపిక్ ప్రాంతానికి వెళ్ళి వియత్నాంలోని అమెరికన్ సైనికాధికారి జనరల్ విలియం వెస్టు మోర్‌లాండ్‌తో, రాంబారి హెచ్రీకాబట్ లాడ్జితో సమాలోచనలు జరపగలనని ప్రెసిడెంట్ జాన్సన్ చెప్పారు.

ఆయన 1966 ఫిబ్రవరిలో హానోలులూ వెళ్ళి, దక్షిణవియత్నాం ప్రధాని గుయెన్ కావోకీతో ఇతర ప్రముఖులతో యుద్ధ సమస్యలపై చర్చలు జరిపారు.

అమెరికాలో మరొక విమాన ప్రమాదం

25 మంది దుర్మరణం

అర్బన (ఓహియో), మార్చి 10— ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన డి ఎస్-9 విమానం నిన్న బాల్టిమోర్‌నుంచి డేటన్ (ఓహియో) వెళుతూ ఇక్కడకు సమీపంలో కూలిపోయింది. ఈ విమానంలో ప్రయాణం చేస్తున్న 25 మంది ప్రయాణీకులు మరణించారు.

థాయిలెండులోని స్థావరాల వినియోగం: వాషింగ్టన్ ధ్రువీకరణ

ఉత్తర వియత్నాంపై దాడులు సాగిస్తున్న అమెరికా విమానాలు థాయిలెండులోని సైనిక స్థావరాలను ఉపయోగిస్తున్నవన్న విషయాన్ని నిన్న ఇక్కడ ప్రభుత్వాధికారులు ధ్రువీకరించారు.

ప్రస్తుతం అమెరికా విమాన దళం ఫైటర్లు ప్రతిఘటన దాడులుచేసే విమానాలు మాత్రమే థాయ్ స్థావరాలను ఉపయోగిస్తున్నాయని వాషింగన్, బాంకాక్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఎనిమిది జట్-బి 52 రకాల విమానాలు థాయ్ స్థావరాల నుంచి పనిచేయడానికి అవకాశాలు లేవని వారు వివరించారు.

ఆ విమానాలు గ్యామ్‌లోని స్థావరాల నుంచి తమ చర్యలను కొనసాగిస్తున్నాయని వారు అన్నారు.

థాయిలెండు ఒప్పుకోలు

బాంకాక్ మార్చి 10 — ఉత్తర వియత్నాంపై దాడులు చేయడానికి తమ స్థావరాలను అమెరికాఉపయోగిస్తున్న దన్న విషయాన్ని నిన్నరాత్రి థాయిలెండ్ అంగీకరించింది

ఇటాలియన్ రాయబారి శాంతి ప్రయత్నాలు

సైగాన్, మార్చి 10— దక్షిణ వియత్నాంలో ఇటాలియన్ రాయబారి నిన్న మాట్లాడుతూ తాను శాంతి చర్చలకై పూర్వరంగం కృషిని సాగిస్తున్నానన్న విషయాన్ని ధ్రువీకరించారు అయితే, తన ప్రయత్నాలు ఫలించగలవని తాను చెప్పజాలనని అయన తెలిపారు.

చైనా, అమెరికా పై భుతలపై పట్టోర్నీ విమర్శ

మాస్కో, మార్చి 10— వియత్నాం పరిష్కారంపట్ల చైనా అమెరికాలు అవలంబిస్తున్న వైఖరులకు నిన్న సోవియెట్ ప్రెసిడెంట్ పోడోర్నీ నిరసించారు.

ఇటీవల ఈ సమస్యపై వెలువడిన చైనీస్ ప్రకటన వియత్నాం యుద్ధంపై పీకింగ్ విధానాలు ఉత్తర వియత్నాం అభిప్రాయాలకు విరుద్ధంగా వున్నవని తెలియజేస్తున్నట్టు శ్రీ పోడోర్నీ పేర్కొన్నారు.

ఇటీవల పరిణామాలు అమెరికా ప్రకటనలలోని దుస్సంకల్పాన్ని వంచన దృష్టిని బట్టబయలు చేస్తున్నవని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికా సేనలకు విశేష సన్మానం

సైగాన్, మార్చి 10 — దక్షిణ వియత్నాంలోని అమెరికన్ సేనలకు కిందటి వారంలో విశేష సన్మానం కలిగించినది ఈదాడులలో 232 మంది సైనికులు మరణించారని నిన్న అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు

దాడులలో ఇంత ఎక్కువమంది సైనికులు నిహతులు కావడం ఇది రెండవ పర్యాయమని ఆయన అన్నాడు.

కిందటి శనివారంలో అంతమైన వారం రోజులలో మరి 1391 మంది సైనికులు గాయపడ్డారని కూడా ఆయన తెలిపారు.

ఆగ్రా సమీపంలో విమాన ప్రమాదం

ఆగ్రా, మార్చి 10— భారతీయ వైమానిక దళానికిచెందినశిక్షణ విమాన మొకటి మొన్న ప్రమాదానికి లోనై ఇక్కడకు పది మైళ్ళ దూరంలో వున్న భరాయ్ గ్రామం సమీపంలోని పొలాలలో కూలిపోయి, మంటలు దగమయింది.

మొన్నఉదయం భరేయా విమానాశ్రయం నుంచి బయలుదేరిన తరువాత కొద్ది నిమిషాలకే ఈ విమానం కూలిపోవడం జరిగింది

విమానంలో వున్న పైలట్, మరి ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

విమానం కూలగా, వెలువడిన అగ్నిజ్వాలల తీవ్రతకు పొలంలోని పంట చాలా వరకు భస్మంసమయినట్టు తెలుస్తున్నది.

రష్యాపై చైనా కొత్త అభాండం

అమెరికాతో కలిసి ఇండియా యుద్ధకృషిని ప్రోత్సహిస్తున్నదట

టోక్యో, మార్చి 10 — ఇండియా యుద్ధకృషికి తోడ్పడడంలో అమెరికాతో పోటీయేట్ యూనియన్ సహకరిస్తున్నదని నేడు చైనా ఆరోపించింది.

దక్షిణ ప్రథమ ఉపమంత్రి మార్షల్ ఖరోవ్ నాయకత్వాన ఇటీవల సోవియెట్ సైనిక ప్రతినిధివరం ఇండియాను సందర్శించిన విషయమై వ్యాఖ్యానిస్తూ న్యూ చైనా వార్తా సంస్థ ఈ అభాండాన్ని వేసింది.

"గోమంటక్ పార్టీ నమ్మకద్రోహం చేసింది"

శ్రీ పీటర్ అల్వారెస్ ఆరోపణ

పానాజి, మార్చి 10 — గోవా డామన్ డయ్యూ కానిసనభకు జరుగనున్న ఎన్నికలలో స్థానాల కేటాయింపు విషయంలో పి. ఎస్. పి ని మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ నమ్మకద్రోహం చేసిందని ప్రజాసోషలిస్టుపార్టీ గోవాశాఖ చైర్మన్ శ్రీ పీటర్ అల్వారెస్ ఆరోపించారు.

పి.ఎస్.పి.తో ఎన్నికల పొత్తు చేసుకొనే విషయాన్ని అభిప్రాయంలోకి మహారాష్ట్రవాద గోమంతక్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బాందోర్కర్ ఎటూ తేల్చకుండ వుంచివేశారని, పి. ఎస్. పి. నామినేషన్లు వేయకుండా చేయడమే ఈ చర్యలోని అంతర్యమని అల్వారెస్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ దశలో మోసాన్ని కనిపెట్టి ప్రజాసోషలిస్టు పార్టీ ఇరుకు అభ్యర్థులను నిలబెట్టినదని, మిగతా అయోజకవర్గాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులను బలపరుస్తున్నదని అయన తెలిపారు.

హైదరాబాద్, మార్చి 10— సుల్తాన్ బజారులోని మహిళా కళాశాల దర్బారీ హాలులో రేపు ఉదయం 10 గంటలకు జరిగే ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం వారిక సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారు.

సమావేశానికి డాక్టర్ ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు.

ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఆల్ పచాచీ ఢిల్లీలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు

రెడ్‌గార్డ్స్, ప్రభుత్వాధికారులమధ్య తీవ్ర సంఘర్షణలు

170 మంది గాయపడ్డట్టు వార్త

కాంటన్ సమీపంలో భవనం ప్రేలి 50 మంది మృతి: పీకింగ్‌లో ముస్లిముల తిరుగుబాటు

హాంకాంగ్, మార్చి 10—

కాంటన్‌కు పంద మైళ్ళ దూరంలో వున్న ఫాన్‌షాన్ పట్టణంలో రెడ్‌గార్డ్సుకు, ప్రభుత్వాధికారాలకు మధ్య జరిగిన సంఘర్షణలలో దాదాపు 170 మంది గాయపడినట్టు తెలియవచ్చింది.

ఇక్కడ ప్రచురించే ఇంగ్లీషు పత్రిక "చైనా మెయిల్" ఈ వార్తను ప్రముఖంగా నిన్న యిచ్చినది.

కాంటన్‌లో గణనీయంగా సైనిక దళాల సంబలనం కన్పించినట్టు ఆ పత్రిక ప్రకటించినది.

మొన్న శుక్రవారంనాడు ఫాన్‌షాన్‌లోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని నాలుగు వేలమంది రెడ్‌గార్డ్స్ చుట్టుముట్టారు. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో 600 మంది ప్రభుత్వోద్యోగులు పనిచేస్తున్నారు

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం ముఖద్వారాన్ని రెడ్‌గార్డ్సు బగలగొట్టి భవనంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో సంఘర్షణలు చెలరేగినవి.

సంఘర్షణలలో 170 మంది మరణించడమో గాయపడడమో జరిగినట్టు కనిపిస్తున్నదని వారాంతంనాడు పోస్టు తెలియజేశాయి.

50 మంది రెడ్‌గార్డ్స్ మృతి

కాంటన్ సమీపంలోని రెడ్‌గార్డ్స్ ప్రధాన కార్యాలయ భవనంలో సంభవించిన పేలుడు ఫలితంగా కనీసం 50 మంది రెడ్‌గార్డ్స్ మరణించినట్టు చైనా జాతీయవాదుల అనుకూల పత్రిక ప్రకటించినది.

కాంటన్ నుంచి వచ్చిన ప్రయాణీకుల సమాచారం ఆధారంగా ఆ పత్రిక ఈ వార్తను ప్రకటించింది.

పేలుడు సంఘటన జరగడానికి 15 వ తేదీన జరిగినది

స్థానిక కళాశాల భవనంలో రెడ్‌గార్డ్సు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

రెడ్‌గార్డ్స్ కార్యాలయంలో న్యాయస్థానాన్ని కూడా నెలకొల్పి, అరెస్టు చేసిన కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వోద్యోగులలో పెక్కురుని మరణానికి శిక్షించినట్టు తెలుస్తున్నది.

కాంటన్ నుంచి వైలుమార్గం ప్రయాణం వల్ల ప్రమాదం యినది.

రెడ్‌గార్డ్స్‌లో ముస్లిముల సంఘర్షణ

పీకింగ్‌లోని చైనా ముస్లిములు రెడ్‌గార్డ్సుతో తీవ్ర సంఘర్షణలకు లోనవడం.

ఈ సంఘర్షణలు జరిగిన రెండు నెలలలో పీకింగ్‌లో జరిగినవి.

ఒక దాడిలో 400 మంది ముస్లిముల పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌పై ముస్లిములు దాడిచేశారు. రాళ్ళు రువ్వారు. పోలీసు స్టేషన్‌ను స్వాధీనపరచుకొని నిర్బంధంలో వున్న ముస్లిములను విడుదలచేసినట్టు తెలుస్తున్నది.

ఫైర్‌మెన్ మోటారు శకటులనే చేరిన అనేకమంది ముస్లిములను పోలీసులు అరెస్టు చేశారు.

మరొక దాడిలో 800 మంది ముస్లిములు మావో అనుకూల ఫుడ్ కార్యాలయంపై దాడిచేశారు. ఆ కార్యాలయాన్ని ధ్వంసంచేసిన అనంతరం మావోదళం స్వాధీనపరచుకొన్న రెడ్‌గార్డ్సుపై దాడి చేశారు.

ఈ సంఘర్షణలో జరిగిన సంఘర్షణలో మనిషిదు కూగా చెప్పుతున్నది. వందలాది రెడ్‌గార్డ్సు అక్రమంగా గాయపడ్డారు.

మావో ఫోటోలను గ్రంథాలను ముస్లిములు తగులబెట్టారు.

పెరుగుతూ రెండవరోజు జరిగిన సంఘటనలు మావో అనుకూల బృందం ప్రచార వాహనాన్ని ముస్లిముల నశనం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ ఏతాకాలను లాగివేశారు. మావోఅనుకూల హాస్టల్సు ఫుడ్ లను ముస్లిములు తగులబెట్టారు.

టిబెట్‌కు ఇండియా పూర్తి మద్దతు

ఇవ్వవలసిన అవసరం ఆసన్నమైందని దలైలామా అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 10 — టిబెట్ ప్రజల స్వేచ్ఛా సాధనకు లౌకికీయ మద్దతుతో సహా నిర్దుష్టమైన మద్దతును టిబెట్‌కు భారత ప్రభుత్వం ఇవ్వవలసిన సమయం ఆసన్నమైందని దలైలామా అన్నారు.

లాసాలో టిబెట్ తిరుగుబాటు వార్షికోత్సవం (మార్చి 10 వ తేదీ) సందర్భంగా దలైలామా ఒక ప్రకటన చేస్తూ "టిబెట్ ప్రజలు పడుతున్న కష్టాలను నేను అత్యంత వివారంతో హర్షిస్తున్నాను. భారత దేశంలో గతఎనిమిదేళ్ళనుంచి ప్రవాసంలో వున్న టిబెటన్లు స్వేచ్ఛా టిబెట్‌కు తిరిగి వెళ్ళాలోజా నిమిత్తం చేయవలసినన్నాహాలన్నీ చేశారు" అని వివరించారు.

ప్రవాసంలో వున్న టిబెటన్ ప్రజల ప్రతినిధులు ఎన్నికైనవారు) ఈ ఐక్యంతో ఒక శాశ్వతమైన రాజ్యాంగాన్ని రూపొందించి ప్రకటించారని బుద్ధ భగవానుని నిర్దేశించిన ప్రకారం న్యాయం, మానవత్వం, ప్రజాస్వామ్యం ప్రాతిపదికలుగా ఈరాజ్యాంగం రూపొందించబడినదని ఆయన వివరించారు.

బహుజాతి సమితిలో టిబెట్ సమస్యపై టిబెట్‌ను సమర్థించిన భారతప్రభుత్వాన్ని, ఇతర దేశాల ప్రభుత్వాలను అయన అభినందించారు.

టిబెట్‌కు స్వేచ్ఛ ఇచ్చి విశ్వవ్యాప్తంచేయడం ఇండియా, చైనాలమధ్య శాశ్వత శాంతి నెలకొనేదని ఆయన చెప్పారు.

రాష్ట్రాలలో అధికారంలో వున్న గవర్నర్లు

పదిమంది కాంగ్రెసేతరులేనట

న్యూఢిల్లీ, మార్చి 10 — రాష్ట్ర గవర్నర్లలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసు వాదులు కానివారే గవర్నర్లలో మూడవ వంతు వారు మాత్రమే కాంగ్రెసు వాదులు.

వీరు రాష్ట్రాల గవర్నర్లు అయా రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వుండగా నియమించబడినందున, అటి వారు వెంటనే రాజీనామా చేయాలని కోరుతారు. ఈ విషయం పెద్దదైంది.

అస్సాం, నాగాలాండ్, పంజాబు హర్యానా, కేరళ రాష్ట్రాలలో మాజీ సివిల్ సర్వీస్ ఉద్యోగులు గవర్నర్లుగా వున్నారు. ఒరిస్సా గవర్నరు అత్యధికవయస్కుడైన ఇంజనీరు.

జమ్మూ, కాశ్మీరు పద్రాసు రాష్ట్రాలలో మాజీ పరిపాలకులు గవర్నరుగా వున్నారు ఇదే ధంగా ప్రస్తుతం పద్రాసు రాష్ట్రానికి గవర్నరుగా వ్యవహరిస్తున్న శ్రీ ఇజల్ సింగ్ కూడా కాంగ్రెస్ వాది కాదు.

మాజీ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పట్టం థానుపిళ్ళై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా వున్నారు.

కాంగ్రెసు వాదులైన కొందరు గవర్నర్లలో ఒకరు లోక్ సభ మాజీ స్పీకరు మరొకరు ఐ. ఎన్. టి. యు. సి. కి చెందినవారు.

అహారంలో కర్రీ పౌడరణ ఇస్తులను నిషేధించే ఉద్యోగిత్ శిక్షణ మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను రేపటి ప్రభుత్వం నియమించినట్టు తిరువేంద్రం వార్త.

క్రీడాభిరామం

సౌత్ జోన్ టెన్నిస్:

అంతర్ మండల బహుమతి ఆంధ్రప్రదేశ్ జట్టు కైవసం

హైదరాబాద్, మార్చి 10—

ఇక్కడ జరిగిన దక్షిణ మండల అంతర్ రాష్ట్రీయ టెన్నిస్ పోటీలలో అంతర్ మండల టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ జట్టు కైవసమయింది పోటీలలో జరిగిన నాలుగు సెక్షన్‌లలోను పురుషులు సీనియర్స్, జూనియర్స్, స్త్రీలు ఆంధ్రప్రదేశ్ గెలుచుకొంది.

పురుషుల సీనియర్స్ సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రను ఓడించింది. స్కోరు 5-0 జూనియర్స్ సెక్షన్‌లో మహారాష్ట్రపై 2-1 స్కోరుతో ఆంధ్రప్రదేశ్ గెలుచుకొంది.

ఆంధ్ర విజయానికి మిశ్రా సోదరులు (శంతనాథ్ మిశ్రా, శంకరనాథ్ మిశ్రా) కారకులు.

డబుల్స్‌లో ఎస్.పి మిశ్రా, ఎస్. ఎస్. మిశ్రాలు కలసి మహారాష్ట్ర క్రీడాకారులు రానడె, కీర్తి కుమార్‌లను ఓడించారు.

సింగిల్స్‌లో రానడె, కీర్తికుమార్‌లు నుంచి ఆంధ్ర జట్టువారు తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కొనవలసివచ్చింది.

నిన్న జరిగిన అజల పరిణామాలు ఇలా వున్నాయి.

పురుషులు (ఫైనల్ ఆంధ్ర,మహారాష్ట్రను ఓడించింది,) స్కోరు 5.0.

డబుల్స్ (ఎస్. పి. మిశ్రా, ఎస్. ఎస్ మిశ్రాలు కలసి రానడె, కీర్తి కుమార్‌లను ఓడించారు. 7-5, 6-3 6-2).

సింగిల్స్ (శంతనాథ్ మిశ్రా రానడెను ఓడించారు 6-2,6-2. 6-1 7-5). ఎస్. శ్రీనివాసరావు కీర్తి కుమార్‌ను ఓడించారు. 7-5, 6-3, 4-6, 6-3, 6-4.

జూనియర్స్: ఫైనల్ మహారాష్ట్ర జట్టుపై ఆంధ్ర గెలుచుకొంది. 2-1. డబుల్స్: సత్యనారాయణ్, శంకరనాథ్‌మిశ్రాలు కలసి రానడె, గిస్ వాలాలనుఓడించారు.7-5,6-4

నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ పోటీ

మహారాష్ట్ర జట్టుపై సికింద్రాబాద్ గెలుపు

విశాఖపట్నం, మార్చి 10— ఇక్కడి మహారాజా మైదానంలో జరుగుతున్న నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటులో బెంగళూరు జట్టు (కమాండ్ వర్క్‌షాప్)వారిని సికింద్రాబాద్ ఎ. ఓ. సి. జట్టువారు ఓడించారు. స్కోరు: 2.1.

సికింద్రాబాద్ జట్టులోని క్రీడాకారులు రైటిన్ నైడ్ రాయ్, రైటి బాబ్ నైడ్ రత్నం, సెంటర్ ఫార్వర్డ్ ప్రేమ్‌కాత్‌లు ఆటలో మంచి ప్రావీణ్యం ప్రదర్శించారు.

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్

బొంబాయి మార్చి 10— ఇక్కడ జరుగుతున్న రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో బెంగాలు జట్టు (బీకే ఇన్ ప్రెస్టర్‌టేట్ ఆఫ్ ఎలెక్ట్రికల్స్) గోవా జట్టు (వాస్కో స్పోర్ట్స్ క్లబ్)ల మధ్య జరిగిన ఆట డ్రా అయింది.

వజీర్‌సుల్తాన్ వాలీబాల్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10— వజీర్ సుల్తాన్ వాలీబాల్ టోర్నమెంట్ ఎ. ఓ. సి. జట్టు మేయర్ జట్టుల మధ్య నిన్న జరిగింది. ఎ. ఓ. సి. జట్టువారు గెలిచారు.

ముఖ్యమంత్రి సాఫుబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు: 16 వ తేదీనుంచి నిర్వహణ

హైదరాబాద్, మార్చి 10— ఆంధ్రప్రదేశ్ సాఫ్టబాల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సాఫ్టబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు దోమలగుడాలోని పికెట్ డ్యుకేషన్స్ కాలేజి గ్రౌండ్సులో 16 వ తేదీ నుంచి జరుగుతాయి.

డేనిష్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు

కోపెన్ హాగన్, మార్చి 10— ఇక్కడ జరుగుతున్న డేనిష్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో మేడ్ ఫైనల్స్‌లో మలేషియా క్రీడాకారులు టాన్ ఎయిక్ హాంగ్ డానిష్ వెండ్ అంటిల్స్‌ను ఓడించారు స్కోరు: 15-3, 15-4.

స్త్రీల సింగిల్స్‌లో జపాన్ క్రీడాకారిణి నోరికొటు కాగి డెన్మార్క్ క్రీడాకారిణిని ఓడించింది.

రంజీట్రోఫీ సెమీఫైనల్స్: రాజస్థాన్ జట్టుకు నాలుగు వికెట్లకు 86 పరుగులు

కలకత్తా, మార్చి 10— రంజీ ట్రోఫీ సెమీఫైనల్స్ పోటీలలోనిన్న ఆట ముగిసే సరికి రాజస్థాన్ జట్టువారు నాలుగు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేశారు.

గుల్బర్గా జిల్లాలోని హుమనాబాద్ ప్రాంతంలో కొత్త టాంక్ నిర్మాణానికి కర్నాటక ప్రభుత్వం అనుమతి యిచ్చింది.





Printed and published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada • Editor: Mamidipudi Venkatarangaiya